


# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం 2004-2026


మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి


శుక్రవారం 12-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 67 రూ॥ 6.00








# పవన్ అనే నేను..త్వరలో ఏపీ సీఎం!?





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888






## •ఢిల్లీ వర్గాల నుంచి అందుతున్న బ్రేకింగ్?
## •పవన్ దూకుడుకు కారణం ఇదేనట?
## •లోకేష్ ను సీఎం చెయాలనుకుంటున్న ఏపీ సీఎం. చంద్రబాబు.
## •కేంద్రం వద్ద చంద్రబాబు ప్రతిపాదన?
## •తిరస్కరించిన ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్‌షా?

- •దశబ్దాలుగా తెలుగుదేశంతో బీజేపీ పొత్తు!
- •చంద్రబాబు రాజకీయాల కోసం మాత్రమే ఉపయోగపడుతున్న బీజేపీ.
- •ఇంత వరకు ఏపీలో బలపడలేక పోయిన బీజేపీ.
- •ఇక దక్షిణాధిలో బలపడాలన్నదే బీజేపీ లక్ష్యం.
- •అందుకు సరైన బాణం పవన్.
- •పవన్ ను సీఎం చేయడమే బీజేపీ ముందున్న కర్తవ్యం.
- •పవన్ తో కలిసి బీజేపీ బలపడేందుకు బీజేపీ సిద్ధం.
- •సనాతన దర్మం ప్రచారం చేయడం కోసం పవన్ ఒక ఆయుధం.
- •కేంద్రంలో మారుతున్న సమీకరణాలు.
- •బాబుకన్నా, పవన్ ఎంతో మేలు?
- •బీజేపీ బలపడేందుకు పవన్ సరైన నాయకుడు.
- •తెలంగాణ లో కూడా బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశం.
- •తెలుగుదేశం అవసరం లేకుండానే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం!
- •22 మంది తృనమూలు ఎంపీల మద్దతుతో బీజేపీకి బలం.
- •ఏపీలో సీఎం మార్పు తద్యమంటున్న డిల్లీ వర్గాలు?

హైదరాబాద్, నేటిధాత్రి:

ఏపి డిప్యూటీ సిఎం. పవన్ కల్యాణ్ త్వరలో ముఖ్యమంత్రి కాబోతున్నారా! అంటే డిల్లీ వర్గాల నుంచి ఔననే సమాదానం వినిపిస్తోంది. త్వరలోనే ఈ కార్యక్రమం పూర్తి చేయాలని కేంద్ర పెద్దలు కూడా అనుకుంటున్నట్లు తెలుస్తోంది. దేశంలో కీలకమైన రాజకీయాల వైపు బిజేపి అడుగులు వేయాలనుకుంటోంది. ఉత్తరాదిలో ప్రాంతీయ పార్టీల హవా లేకుండా చూసుకుంటున్న బిజేపి, దక్షిణాదిలో కూడా బిజేపి పూర్తి స్ధాయిలో పాగా వేయాలనుకుంటోంది. వరుసగా మూడు సార్లు కేంద్రంలో బిజేపి అదికారంలోకి వచ్చినా, దక్షిణాదిలో అదికారం కోసం ఎంతో ప్రయాసపడాల్సి వస్తోంది. కర్నాకటలో గతంలో అధికారంలో వున్నా, ఇప్పుడు లేదు. ఇలాంటి సమయంలో దక్షిణాదిల క్రౌడ్ పుల్లర్ అయిన పవన్ కళ్యాన్‌ను పూర్తి స్ధాయిలో రంగంలోకి దింపి, బిజేపి బలోపేతం కావాలనుకుంటోంది. దక్షిణాది రాష్ట్రాలలో బిజేపి కన్నా, ఎక్కువగా ప్రజలను సనాతనం వైపు మళ్లిస్తున్న నాయకుడిగా పవన్‌కు ఇప్పటికే పేరుంది. బిజేపి అడుగు జాడల్లో పూర్తిగా నడుస్తున్నట్లు కూడా పేరు స్ధిరపడిపోయింది. ఒకప్పటి పవన్ వేరు. ఇప్పుడు పవన్ వేరు. తాజాగా ఆయన ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కొన్ని విషయాలు కండబద్దలు కొట్టినట్లు చెప్పారు. తాను గతంలో కమ్యూనిజం వైపు అడుగులు వేసిన మాట వాస్తవం. కాని దేశానికి ఇప్పుడు ఐక్యత ముఖ్యం. దేశ సమగ్రత ఎంతో అవసరం. దేశ సమగ్రతను కేవలం బిజేపి మాత్రమే కాపాడగలుగుతుందన్న విశ్వాసం వుంది. అందువల్ల తాను కూడా పూర్తి సనాతన ధర్మం ప్రచారం కోసం పాటుపడుతున్నాని అన్నారు. దేశం, దర్మం కోసం, దేశ సమగ్రతకోసం తాను రాజకీయాలు చేయాలనుకుంటున్నాను అనే విషయాన్ని కూడా ఒక రకంగా స్పష్టం చేశారు. ప్రపంచంలో మారుతున్న మార్పులకు అనుగుణంగా మనం కూడా మారాల్సిన అవసరం ఏర్పడుతోంది. జాతీయ భావం ప్రజల్లో మరింత పెంచాల్సిన అవసరం వుంది. ప్రాంతీయ వాదాలు దేశ సమగ్రతకు ప్రమాదం అని పవన్ కల్యాణ్ అన్నారు. అంటే ఆయన పూర్తిగా బిజేపి కనుసన్నల్లో నడిచేందుకు సిద్దపడ్డారు అనేది స్పష్టంగా తెలుస్తోంది. బిజేపి విశ్వాసాన్ని పవన్ పూర్తిగా పొందినట్లే తేలిపోతోంది. అందువల్ల బిజేపి ఇకపై చంద్రబాబుతో అవసరం లేదన్న భావనలోకి వచ్చినట్లు కనిపిస్తోంది. గత ఎన్నికల్లో పవన్ మూలంగానే తెలుగుదేశం అంత మెజార్టీతో అదికారంలోకి రాగలిందన్న అభిప్రాయంతో బిజేపి వుంది. ఇకపై పవన్‌ను ప్రోత్సహిస్తే ఒక దెబ్బకు రెండు పిట్టలు అనేది నిజమైతుంది. ముఖ్యంగా తెలుగుదేశంతో శాశ్వతంగా తెగదెంపులకు అవకాశం ఏర్పడుతుంది. గత నలభై సంవత్సరాలుగా బిజేపితో తెలుగుదేశం అంటకాగుతోంది. కాని దాని వల్ల బిజేపికి పెద్దగా ఒరిగిందేమీ లేదు. బిజేపిపొత్తుతోనే తెలుగుదేశం గెలుస్తూ వస్తోంది. కాని బిజేపి బలపడేందుకు తెలుగుదేశం అవకాశమివ్వడం లేదు. ఒకప్పుడు ఉత్తరాదిలో బిజేపి బలంగా వున్నా, దక్షిణాది నాయకులను జాతీయ అధ్యక్షులుగా పార్టీ నియమించింది. అందులో వెంకయ్య నాయుడుకు అనేక సార్లు పార్టీ అవకాశమిచ్చింది. ఆయన కూడా బిజేపి బలోపేతం కోసం పెద్దగా పాటు పడినట్లు చరిత్ర లేదు. పైగా తెలుగుదేశం కోసం ఆయన కృషి చేసినట్లు కూడా బిజేపిలో ఓ వాదన వుంది. తెలుగుదేశం పార్టీకి అవసరం వచ్చినప్పుడు బిజేపితో కలిసిపోవడం, తర్వాత బిజేపిని వదులుకోవడం చంద్రబాబుకు పరిపాటిగా మారింది. బిజేపి కోసం ఆయన గట్టిగా నిలబడింది ఎప్పుడూ లేదు. బిజేపి ఇబ్బందుల్లో వున్నప్పుడు ఆయన తన సొంత రాజకీయాలు చూసుకున్నారు. బిజేపిని వదిలేశారు. ఏ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ పుట్టిందో అదే కాంగ్రెస్‌తో జత కట్టిన రోజులు కూడా వున్నాయి. అక్కడ రాజకీయం అనుకున్నంత సాగనప్పుడు మళ్లీ బిజేపి పంచన చేయడం అలవాటైంది. ఇకపై తెలుగుదేశం రాజకీయాలకు అవకాశమివ్వకుండా చూడాలని, అప్పుడే బిజేపి బలపడుతుందని కేంద్ర పెద్దలు నమ్ముతున్నారు. అంతే కాకుండా మామూలు సమయంలోనే చంద్రబాబు తన మార్కు రాజకీయాల కోసం ప్రయత్నం చేస్తారు. ఇప్పుడు చంద్రబాబు మీద ఆధారపడిన కేంద్రాన్ని ఆఖరు దశలో ముంచేయడన్న గ్యారెంటీ ఏమీ లేదు. గతంలో తమిళనాడుకు చెందిన జయలలిత మూలంగా వాజ్ ప్రభుత్వం కూలిపోయింది. అలాంటి పరిస్ది తి తెచ్చుకోవద్దు. ఒక్కసారి పడిపోతే మళ్లీ లేవడం ఏ పార్టీకైన కష్టం. దీపం వుండగానే ఇల్లు చక్కదిద్దుకోవాల నుకుంటున్నారు. అందుకే బెంగాల్‌లో పూర్తి స్ధాయిలో శ్రద్దపెట్టి బిజేపి గెలిచింది. తృణమూల్‌ను చెల్లా చెదురు చేసింది. ఇప్పుడు ఏకంగా తృణమూల్ కాంగ్రెస్ చెందిన 22 మంది ఎంపిలు , ఆ పార్టీ నుంచి బైటకు వచ్చారు. బిజేపికి బయటి నుంచి మద్దతు ఇచ్చేందుకు సిద్దపడుతున్నారు. తెలుగుదేశం పార్టీకి ప్రస్తుతం 16 మంది ఎంపిలున్నారు. 26 మంది ఎంపిలున్న జేడియూను పక్కన పెట్టి బిహార్‌లో బిజేపి అదికారంలోకి వచ్చింది. నితీష్‌ను రాజ్యసభకు తెచ్చుకొని దారిలోకి తెచ్చుకున్నది. ఏపిలో ఆ పరిస్దితి లేదు. బిజేపికి అసెంబ్లీలో అంత బలం లేదు. కేంద్రలో బిజేపికి బలం పెరిగితే చంద్రబాబును ఎలాంటి ఆటైనా ఆడించొచ్చు. అవసరమైతే చంద్రబాబును పక్కన పెట్టొచ్చు. చంద్రబాబు అవసరం లేదని కూడా చెప్పవచ్చు. రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. తన వల్లే కేంద్రం నిలబడుతోందన్న ఆలోచనతో వున్న చంద్రబాబు పెత్తనం తగ్గించాలన బిజేపిలో చాలా కాలంగా వుంది. బెంగాల్‌లో గెలవడంతో బిజేపికి ఆ అవకాశం కలిసి వచ్చింది. చంద్రబాబు అవసరం ఒక రకంగా తీరిపోయింది. బిజేపి దక్షిణాదిలో బలపడేందుకు సమయం ఆసన్నమైంది. ఇప్పటికిప్పుడు తెలుగుదేశంలో చీలిక వచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఎందుకంటే లోకేష్ ఇంకా తండ్రి చాటు నాయకుడే. గత ఎన్నికల ముందు పాదయాత్ర చేసినా లోకేష్‌ను చూసి, జనం ఓట్లేసింది లేదు. లోకేష్ పాదయాత్ర వల్ల పార్టీ గెలిచింది కాదు. చంద్రబాబు నాయకత్వం మూలంగానే తెలుగుదేశం గెలిచింది. అది బిజేపి పొత్తు మూలంగానే అంత మెజార్టీ సొంతమైంది. అందుకు పవన్ బలం కూడా ఎంతో తోడయ్యింది. చంద్రబాబు లేని తెలుగుదేశం రాజకీయం శూన్యం. తెలుగుదేశం పార్టీని నడిపించేంత శక్తి లోకేష్‌కు లేదు. ఆ కమ్యూనికేషన్ స్కిల్స్ అసలే లేవు. అలాంటి లోకేష్‌ను సిఎం చేయాలని చంద్రబాబు చూస్తున్నారు. తృణమూల్ ఎంపిలు యూటర్న్‌తో చంద్రబాబు ఆశలన్నీ ఆవిరయ్యాయి. లోకేష్‌ను సిఎం. చేయాలనుకున్న ఆలోచనలకు గండిపడ్డాయి. పైగా పిడుగులాంటి వార్తలు వినాల్సి వస్తుందని చంద్రబాబు ఊహించి వుండరు. చంద్రబాబును జాతీయ రాజకీయాల్లోకి తీసుకొని, పవన్‌ను సిఎం చేయాలనుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. చంద్రబాబు కేంద్రం చెప్పినట్లు వింటే ఒక రకంగా,వినకపోతే మరో రకంగా ప్లాన్ ఎ, ప్లాన్ బి కూడా సిద్దమౌతుందని తెలుస్తోంది. ఎలాగూ జగన్ బిజేపిని ఎదిరించే పరిస్దితి లేదు. కేంద్రానికి జగన్ మద్దతు కూడా వుంది. పవన్ మద్దతు పూర్తిగా వుంది. చంద్రబాబు మద్దతు వల్ల ఒరిగేదేమీ లేదు. తెలుగుదేశం బలంగా వుంటే , బిజేపికే నష్టం. అందువల్ల ముందు తెలుగుదేశం పార్టీని దెబ్బకొడితే, బిజేపి బలపడుతుంది. వచ్చే ఎన్నికల్లో ఏపిలో కూడా అదికారంలోకి వస్తుంది. అవసరమైతే వచ్చే ఎన్నికల్లో కూడా పవన్‌ను సిఎం. అభ్యర్దిగా ప్రకటించి, చెరి సగం స్ధానాలు పోటీ చేయడానికి కూడా బిజేపి సిద్దపడుతున్నట్లు సమాచారం. అయితే పవన్‌ను డిప్యూటీగానే వుంచి, వచ్చే ఎన్నికలకు వెళ్లడం కన్నా, పవన్‌ను ఏపి సిఎంచేసి, ఎన్నికలకు వెళ్లడమే ఎంతో మంచిదని అనుకుంటున్నారు. అదే జరిగితే వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో పూర్తి స్ధాయిలో, ఏపిలో పాక్షిక స్ధాయిలోనైనా అధికారంలో కొనసాగేందుకు వీలౌతుంది. పవన్‌కు తమిళనాడు, కర్నాకట, కేరళలో కూడా అభిమానులున్నారు. ఆయన చరిష్మా ఎంతో కొంత ఇతర రాష్ట్రాలలో బిజేపికి ఉపయోపడుతుంది. తెలుగుదేశం వల్ల ఇలాంటి ప్రయోజనం ఏమీ లేదు. పైగా తెలుగుదేశానికి ప్రతిసారి బిజేపియే ఊపిరి పోయాల్సి వస్తోంది. ఈ నిజం కేంద్రం గ్రహించింది. ఇక రాజకీయం మొదలు పెట్టనుంది. పవన్‌ను సిఎం. చేయడంతో ఆట మొదలౌతుంది???







# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY





శుక్రవారం 12-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 67 రూ॥ 6.00








చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# తృణమూల్ విలీనం కాంగ్రెస్‌కు ఆత్మహత్య సదృశం

- సంక్షోభం నుంచి గట్టెక్కడానికే మమత వ్యూహం
- గతంలో మమత వైఖరిని మరువని కాంగ్రెస్ అధినాయకత్వం

- తృణమూల్ కలిస్తే కాంగ్రెస్ ప్రతిష్ఠ మరింత దెబ్బతినడం ఖాయం
- అవసరం తప్ప నిబద్ధత లేని మమతా బెనర్జీ
- ఇప్పటికే పూర్తి అప్రదిష్టపాలైన తృణమూల్ కాంగ్రెస్
- ఎన్నికలు ముగిసిన నెలరోజుల్లోనే చీలికలు పీలికలు
- వరుస ఓటములతో కునారిల్లుతున్న కాంగ్రెస్
- విలీనం చేసుకుంటే తృణమూల్ పెద్ద గుదిబండే
- కాంగ్రెస్‌పై ఎదురుదాడికి బీజేపీకి మరింత సులువు
- కాంగ్రెస్ ఏం నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి

డెస్క్, నేటిధాత్రి:
ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం 'ఇందిరా భవన్'లో ఏఐసీసీ (ఏఐసీసీ) జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ అత్యవసర సమావేశం గురువారం ప్రారంభమైం ది. దేశంలో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ కీలక భేటీని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు, వివిధ రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌లు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షులు హాజరయ్యారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కూడా ఈ భేటీకి వెళ్లారు. టీఎంసీ రాజకీయ సంక్షోభం, రాజ్యసభ నామినేషన్ వివాదం, ఆపరేషన్ లోటస్ భయాలపై సీరియస్‌గా చర్చలు జరుగుతున్నాయి. వీటిల్లో కాంగ్రెస్‌లో విలీనానికి తఅణమూల్ కాంగ్రెస్ చేస్తున్న యత్నాలను కాంగ్రెస్ ఆమోదిస్తుందా? లేదా? అన్నది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా వుంది. విలీనం వల్ల కలిగే లాభనష్టాలపై ఇప్పటినుంచే విశ్లేషణల్లో విపరీతంగా చర్చ నడుస్తోంది. అనుకూలాంశాల విషయానికి వస్తే టీఎంసీ విలీనం జరిగితే, లోక్‌సభ మరియు రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీ సభ్యుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. ఇది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గట్టిగా ఢీకొట్టడానికి హస్తం పార్టీకి మరింత బలాన్ని ఇస్తుంది. విపక్ష కూటమి (ఇండీ కూటమి)లో కాంగ్రెస్ పాత్ర తిరుగులేని విధంగా మారుతుంది. మమతా బెనర్జీ వంటి సీనియర్ నేత మద్దతు అధికారికంగా లభించడం కలిసివ చ్చే అంశం. పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ చాలా కాలంగా బలహీన పడింది. టీఎంసీ క్యాడర్ కాంగ్రెస్‌లోకి వస్తే, అక్కడ బిజెపిని అడ్డుకోవడానికి కాంగ్రెస్‌కు క్షేత్రస్థాయి బలం దొరుకుతుంది. ఇక ప్రతికూలాం శాలేవంటే...ఇప్పటికే టీఎంసీకి చెందిన 20 మంది లోక్‌సభ ఎంపీలు మమతా బెనర్జీపై తిరుగుబాటు చేసి ఎన్‌డీఏ (ఎన్‌డీఏ) కు మద్దతు ఇస్తున్నారు. ఈ స్థితిలో టీఎంసీని విలీనం చేసుకుంటే, ఆ తిరుగుబాటుదారుల వల్ల చట్టపరమైన, సాంకేతిక సమస్యలు ఎదురవు తాయి. బెంగాల్‌లోని స్థానిక కాంగ్రెస్ నాయకులు (ముఖ్యంగా అధిర్ రంజన్ చౌదరి వంటి వా రు) మొదటి నుండి మమతా బెనర్జీని, ఆమె పార్టీ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నారు. ఈ విలీనం స్థానిక కాంగ్రెస్ నేతలకు నచ్చకపోవచ్చు. మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీలను పార్టీలోకితీసుకుంటే వారికి కాంగ్రెస్ జాతీయ స్థాయిలో ఎలాంటి పదవులు ఇవ్వాలనేది పెద్ద తలనొప్పిగా మారుతుంది. ఈ నేపథ్యంలో హస్తినలో జరిగిన అత్యవసర భేటీలో కాంగ్రెస్ అధిష్ఠానం ఈ విలీనం వల్ల జరిగే లాభనష్టాలపై సుదీర్ఘంగా చర్చిస్తోంది. అయితే, పూర్తి స్థాయిలో విలీనం చేసు కోవాలా? లేక కేవలం పార్లమెంటరీ ఐక్యతను మాత్రమే కొనసాగించాలా? అనే దానిపై కాంగ్రెస్ ఇంకా అధికారిక తుది నిర్ణయాన్ని ప్రకటించాల్సివుంది.

## కాంగ్రెస్ పరంగా సున్నితమైన అంశం

నిజం చెప్పాలంటే రాజకీయ వ్యూహాల పరంగా మరియు రాబోయే ఎన్నికల సమీకరణాల దృష్ట్యా టీఎంసీ (టీఎంసీ)తో జతకట్టడం లేదా విలీన ప్రతిపాదనను అంగీకరించడం కాంగ్రెస్ పార్టీకి అత్యంత సున్నితమైన మరియు రిస్క్‌తో కూడిన నిర్ణయం. పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీ ఉదంతం, బగ్గు కుంభకోణం, ఉపాధ్యాయ నియామకాల అవినీతి వంటి అంశాలపై టీఎంసీ తీ వ్ర ఆరోపణలు ఎదుర్కొంది. అలాగే ఎన్నికల అనంతర హింస, బంగ్లాదేశ్ చొరబాట్లకు మద్దతు ఇస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఇప్పుడు టీఎంసీతో చేతులు కలపడం వల్ల, బీజేపీ ఈ అంశాలన్నింటినీ అస్త్రాలుగా మలచుకుని దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో రాజకీయ దాడి చేసే అవకాశం ఉంది. బెంగాల్‌లో హిందువులపై దాడులు జరిగాయనే ఆరోపణలు, మైనారిటీ బుజ్జగింపు రాజకీయాల అంశాన్ని బీజేపీ హిందీ హఅదయభూమి (ఉత్తర భారతదేశం)లో ప్రధానంగా ప్రచారంలోకి తెస్తుంది. ఇది ఉత్తరాది రాష్ట్రాలలో కాంగ్రెస్ తన సొంత హిందూ ఓటు బ్యాంకును కోల్పోవడానికి కారణం కావచ్చు. పశ్చిమ బెంగాల్‌లోని క్షేత్రస్థాయి కాంగ్రెస్ కార్యకర్తలు ఇన్నాళ్లూ టీఎంసీ దాష్టీకాలకు, హింసకు వ్యతిరేకంగా పోరాడారు. ఇప్పుడు అదే పార్టీతో విలీనం అంటే స్థానిక కాంగ్రెస్ క్యాడర్ పూర్తిగా నైరాశ్యంలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉంది.

## కాంగ్రెస్ ఆలోచన

అవినీతి, హింస ఆరోపణలు ఉన్నప్పటికీ, పార్లమెంట్‌లో ప్రతిపక్ష సీట్ల సంఖ్యను పెంచుకోవడానికి టీఎంసీ ఎంపీలు మరియు ఎమ్మెల్యేల మద్దతు కాంగ్రెస్‌కు అవసరం. బెంగాల్‌లో బీజేపీని ఒంటరిగా ఎదుర్కోవడం కాంగ్రెస్‌కు సాధ్యం కాదు. టీఎంసీ బలాన్ని తమతో కలుపుకోవడం ద్వా రా అక్కడ బీజేపీ విజయయాత్రకు బ్రేక్ వేయవచ్చని కాంగ్రెస్ అధిష్ఠానంలోని ఒక వర్గం భావిస్తోంది. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే కేంద్ర దర్యాప్తు సంస్థలను (ఈడీ, సీబీఐ) వాడుకుని టీఎంసీ నేతలపై అవినీతి ముద్ర వేశారని కాంగ్రెస్ ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయవచ్చు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరనే సూత్రం ప్రకారం కాంగ్రెస్ అడు గులు వేస్తున్నప్పటికీ, టీఎంసీతో స్నేహం 'రెండు వైపులా పదునున్న కత్తి' లాంటిదే. దీనివల్ల పార్లమెంట్‌లో తాత్కాలికంగా బలం పెరిగినా, దీర్ఘకాలంలో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నైతిక విలువలకు, విశ్వసనీయతకు ఇది పెద్ద పరీక్షగా మారుతుంది.



## మమత పెడుతున్న షరతులు

పార్టీలో తీవ్ర సంక్షోభం ఉన్నప్పటికీ, మమతా బెనర్జీ కాంగ్రెస్ ముందు కొన్ని గట్టి షరతులు ఉంచినట్లు రాజకీయ వర్గాల సమాచారం. లోక్‌సభలో విపక్ష నేత పదవిని తనకు లేదా తన పార్టీ ప్రతినిధికి కేటాయించాలని మమత డిమాండ్ చేస్తున్నారు. విలీనం జరిగినప్పటికీ, పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో తానే సుప్రీమ్‌గా ఉండాలని, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యత కూడా తనకే అప్పగించాలని కోరుతున్నారు. భవిష్యత్తు నాయకత్వంలో తన వారసుడు అభిషేక్ బెనర్జీకి ఏఐసీసీ (ఏఐసీసీ) లో జాతీయ స్థాయి ప్రాధాన్యత కలిగిన పదవి ఇవ్వాలని షరతు పెట్టారు.

## కాంగ్రెస్ అంతర్గత వ్యూహం

ఈ నిబంధనలపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. పూర్తి విలీనం కంటే ఒక మధ్యేమార్గం కోసం వారు అన్వేషిస్తున్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత పదవిని మమతా బెనర్జీకి ఇవ్వడానికి కాంగ్రెస్ సిద్ధంగా లేదు. పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన సీనియర్ల ను కాదని ఈ పదవిని ఇస్తే అంతర్గత ముఠా తగాదాలు పెరుగుతాయని రాహుల్ గాంధీ భావి స్తున్నారు. ప్రస్తుతానికి టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేసుకోవడం కంటే, 'ఇండియా కూటమి' లో భాగస్వామిగా ఉంటూనే పార్లమెంట్‌లో ఉమ్మడిగా పోరాడేలా ఒప్పందం చేసుకోవడం మంచిదనే యోచనలో సోనియా గాంధీ ఉన్నట్లు తెలుస్తోంది. దీనివల్ల టీఎంసీపై ఉన్న అవినీతి, హింసమరకలు నేరుగా కాంగ్రెస్‌కు అంటుకోకుండా జాగ్రత్త పడవచ్చు.

## గతంలో మమత వైఖరిని మరువని కాంగ్రెస్

గతంలో కాంగ్రెస్ నాయకత్వంపై మమతా బెనర్జీ ప్రదర్శించిన కఠినమైన మరియు మొండి వైఖరిని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రస్తుతం కచ్చితంగా పరిగణనలోకి తీసుకుంటున్నారు. రాజకీయ వర్గాల సమాచారం ప్రకారం, కాంగ్రెస్ అధిష్ఠానం ఈ విలీన ప్రతిపాదనపై అంత సులభంగా ముందడుగు వేయకపోవడానికి ఆమె గత చరిత్రే ప్రధాన కారణం. గతంలో మమతా బెనర్జీ పలుమార్లు రాహుల్ గాంధీ రాజకీయ వ్యూహాలను, నాయకత్వ పటిమను బహిరంగంగానేతక్కువ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 'ఐసీ యూ' లో ఉందంటూ ఆమె గతంలో వ్యాఖ్యానించారు. పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ పార్టీని పూర్తిగా తుడిచిపెట్టేలా ఆమె వ్యూహాలు రచించారు. గోవా, త్రిపుర, మేఘాలయ వంటి రాష్ట్రాలలో కాంగ్రెస్ సీనియర్ నేతలను దక్కించుకుని, అక్కడ కాంగ్రెస్‌ను బలహీనపరచడానికి టీఎంసీ ప్రయత్నిం చింది. గత ఎన్నికల సమయంలో 'ఇండియా కూటమి' లో భాగస్వామిగా ఉన్నప్పటికీ, బెంగాల్‌లో కాంగ్రెస్‌కు కనీస సీట్లు ఇవ్వడానికి కూడా మమత నిరాకరించారు. ఏకపక్షంగా తమ అభ్యర్థులను ప్రకటించి కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టారు. బెంగాల్‌లో కాంగ్రెస్, లెఫ్ట్ (సీపీఎం) పార్టీలతో కలిసి పోటీ చేయడాన్ని నిరసిస్తూ ఆమెపలుమార్లు జాతీయ స్థాయి విపక్షాల సమావేశాలకు హాజరుకాకుండా ముఖం చాటేశారు. ఒక సారి సంక్షోభం నుండి బయటపడిన తర్వాత, మమతా బెనర్జీ మళ్లీ కాంగ్రెస్ నాయకత్వాన్ని ఎదిరించే అవకాశం ఉందని రాహుల్ గాంధీ వర్గం గట్టిగా నమ్ముతోంది. ఆమెకు లోక్‌సభ ప్రతిపక్ష నేత వంటి కీలక పదవి ఇస్తే, ఆమె కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాలను కూడా శాసించే ప్రమా దం ఉందని భయపడుతున్నారు. ఇప్పుడు కేవలం సొంత పార్టీ మునిగిపోతుందనే (60 మంది ఎమ్మెల్యేలు, 20 మంది ఎంపీల తిరుగుబాటు వల్ల) భయంతోనే మమత కాంగ్రెస్ శరణు కోరారని, ఇది స్వార్థ రాజకీయమే తప్ప కాంగ్రెస్‌పై ప్రేమతో కాదని అధిష్ఠానానికి స్పష్టమైన అవగాహన ఉంది. అందుకే, గత చేదు అనుభవాలను దఅష్టిలో ఉంచుకునే సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు మమత పెడుతున్న షరతులకు లంగకుండా, ఆమెను కేవలం పరిమిత పరిధిలోనే ఉం చాలని భావిస్తున్నారు. దీనిపై కాంగ్రెస్ కోర్ కమిటీ తుది నిర్ణయం త్వరలోనే వెలువడే అవకాశం ఉంది.




## కాంగ్రెస్ సీనియర్ల హెచ్చరికలు

కాంగ్రెస్ పార్టీలోని పాత తరం నేతలు, సీనియర్లు ఈ విలీన ప్రతిపాదనపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు చాలా హెచ్చరికలతో కూడిన సలహాలు ఇస్తున్నారు. మమతా బెనర్జీని పార్టీలోకి తీసుకుంటే ఆమె శైలి వల్ల కాంగ్రెస్ అంతర్గత క్రమశిక్షణ దెబ్బతింటుందని సీనియర్లు భ యపడుతు న్నారు. ఆమె ఎప్పుడూ ఒంటెద్దు పోకడలతో నిర్ణయాలు తీసుకుంటారని, అది పార్టీ జాతీయ నాయకత్వానికి తలనొప్పిగా మారుతుందని హెచ్చరిస్తు న్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత పదవిని మమతకు లేదా ఆమె వర్గానికి ఇస్తే, ఇన్నాళ్లూ పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నేతలకుఅన్యాయం జరుగుతుందని, ఇది పార్టీలో కొత్త అసంతఅప్తికి దారితీస్తుందని స్పష్టం చేస్తున్నారు. ఒకవేళ విలీనం చేసుకోవాల్సి వస్తే, ఎలాంటి ముందస్తు షరతులు లేకుండా, కాంగ్రెస్ హైకమాండ్ చెప్పినట్లు వినడానికి సిద్ధపడితేనే చేర్చుకోవా లని, లేదంటే కేవలం వెలుపల నుండి మద్దతు తీసుకోవడమే శ్రేయస్కరమని సలహా ఇస్తున్నారు.

## బెంగాల్ కాంగ్రెస్‌లో వ్యతిరేకత

పశ్చిమ బెంగాల్‌కు చెందిన స్థానిక కాంగ్రెస్ నాయకత్వం మమతా బెనర్జీతో లేదా టీఎంసీతో చేతులు కలపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. బెంగాల్‌లో గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ కార్యకర్తలు టీఎంసీ దాడులకు, హింసకు వ్యతిరేకంగా క్షేత్రస్థాయిలో పోరాడుతున్నారు. ఇప్పుడు అదే పార్టీతో విలీనం అంటే తాము ఇన్నాళ్లూ చేసిన పోరాటానికి అర్థం లేకుండా పోతుందని స్థానిక నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బెంగాల్ కాంగ్రెస్ సీనియర్ నేత అధిర్ రంజన్ చౌదరి మొదటి నుండి మమతా బెనర్జీ అవినీతి, ఏకపక్ష నిర్ణయాలపై పోరాడుతున్నారు. ఆయనవర్గం ఈ విలీన ప్రతిపాదనను పూర్తిగా వ్యతిరేకిస్తోంది. దీనివల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ తన సొంత అస్తిత్వాన్ని కోల్పోయి, టీఎంసీకి లంగిపోయినట్లు అవుతుందని వారు అధిష్ఠానానికి స్పష్టం చే శారు.



## బీజేపీ ఎదురుదాడి

ఉపాధ్యాయ నియామకాల కుంభకోణం, బగ్గు దందా, శారదా చిట్‌ఫండ్ వంటి భారీ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న టీఎంసీని కాంగ్రెస్‌లో చేర్చుకోవడం అంటే, కాంగ్రెస్ పార్టీ అధికారికంగా అవినీతికి కొమ్ముకాస్తున్న ట్లేనని బీజేపీ విమర్శిస్తోంది. బంగ్లాదేశ్ చొరబాట్లను ప్రోత్సహి స్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు



చేస్తున్న మమతా బెనర్జీతో కాంగ్రెస్ జతకట్టడం దేశ భద్రతకే ప్రమాదకరమని, కాంగ్రెస్ కేవలం అధికారం కోసమే ఇలాంటి దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతోందని బీజేపీ ఆరోపిస్తోంది. బెంగాల్ ఎన్నికల అనంతర హింసలో అనేకమంది హిందువులు, ప్రతిపక్ష కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, అలాంటి రక్తం అంటిన చేతులతో కాంగ్రెస్ హస్తం కలపడం ఆ పార్టీ నైతిక పతనానికి నిదర్శనమని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు.



## సంక్షోభంతోనే కాంగ్రెస్‌వైపు చూపు

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీలో మునుపెన్నడూ లేని విధంగా తీవ్ర రాజకీయ సంక్షోభం నెలకొంది. మూడు దశాబ్దాలుగా తిరుగులేని శక్తిగా వెలిగిన మమతా బెనర్జీ సామ్రాజ్యం ప్రస్తుతం నిలువునా చీలిపోయే స్థితికి చేరుకుంది. పార్టీకి చెందిన 80 మంది ఎమ్మెల్యేలలో దాదాపు 60 మంది ఎమ్మెల్యేలు రెబెల్ లీడర్ రితబ్రతా బెనర్జీ క్యాంప్ వైపు మొగ్గు చూపారు. వీరంతా విడిగా ఒక బ్లాక్‌గా ఏర్పడ్డారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఎంపిక కోసం పంపిన లేఖలో తమ సంతకాలను ఫోర్జరీ చేశారంటూ పలువురు ఎమ్మెల్యేలు నేరుగా అభిషేక్ బెనర్జీపై ఆరోపణలు గుప్పించారు. లోక్‌సభలో ఉన్న 28 మంది టీ ఎంసీ ఎంపీలలో 20 మంది ఎంపీలు (చీఫ్ విప్ కాకోలి ఘోష్ దస్తీదార్ నేతఅత్వంలో) తాము మమతా బెనర్జీని వీడి, కేంద్రంలోని బీజేపీ నేతఅత్వంలోని ఎన్‌డీఏ (ఎన్‌డీఏ) కూటమికి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. వీరంతా తమను ప్రత్యేక గ్రూపుగా గుర్తిం చాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ మరియు రాజ్యసభ ఎంపీ సుస్మితా దేవ్ తమ పదవులకు రాజీనామాలు సమర్పించారు. తిరుగుబాటు తీవ్రమవ్వడంతో ఢిల్లీలోని టీఎంసీ కార్యాలయాన్ని కూడా ఖాళీ చేయాల్సి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి వ్యతిరేకత ఎదురవుతుండటంతో ఇప్పటివరకు 101 మందికి పైగా టీఎంసీ కౌన్సిలర్లు, స్థానిక సంస్థల ప్రతి నిధులు రాజీనామాలు చేశారు.

ఇప్పటివరకు రాహుల్‌గాంధీ లేదా కాంగ్రెస్‌ను ఎంతమాత్రం ఖాతరు చేయని మమతా బెనర్జీ ఇప్పుడు తన పుట్టి మునిగిపోతున్న దశలో, ఆసరాకోసం కాంగ్రెస్సే దిక్కయింది. పార్టీ అస్తిత్వమే ప్రమాదంలో పడటంతో హస్తినలో మకాం వేసిన మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీలు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ఈ సంక్షో భం నుండి పార్టీని కాపాడుకోవడానికి టీఎంసీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసే దిశగా తీవ్రంగాచర్చలు జరుగుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ఒకవైపు తాను మునిగిపోతు న్నా, ఆసరాకోసం వచ్చి కాంగ్రెస్ నాయకత్వానికి షరతులు విధించిన తెంపరితనం ఒక్క మమత కే దక్కింది.



నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



శుక్రవారం 12-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 67 రూ॥ 6.00





# A merger with Trinamool would be akin to suicide for the Congress




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- **Mamata's strategy is aimed at overcoming the current crisis**
- **The Congress leadership has not forgotten Mamata's past conduct**
- **A merger with Trinamool would certainly further damage the Congress party's reputation**
- **Mamata Banerjee acts out of necessity rather than commitment**
- **The Trinamool Congress is already facing a severe loss of credibility**
- **The party has fractured significantly within just a month of the elections**
- **The Congress is reeling from a series of electoral defeats**
- **A merger with Trinamool would prove to be a major liability**
- **It would make it easier for the BJP to launch counter-attacks against the Congress**
- **It remains to be seen what decision the Congress will take**

**Desk Netidhatri :**

An emergency meeting of the Congress party began on Thursday at its headquarters, 'Indira Bhavan,' in Delhi, presided over by AICC National President Mallikarjun Kharge. This crucial meeting was convened against the backdrop of rapidly changing political developments in the country. Congress General Secretaries, in-charges for various states, and Pradesh Congress Committee (PCC) presidents attended the meeting. Telangana Chief Minister A. Revanth Reddy and TPCC Chief Mahesh Kumar Goud also participated. Serious discussions are underway regarding the TMC's political crisis, the Rajya Sabha nomination controversy, and fears surrounding 'Operation Lotus.' Amidst these issues, the question of whether or not the Congress will accept Trinamool Congress's proposal for a merger has become a hot topic of discussion. Intense analysis and debate are already underway regarding the potential pros and cons of the merger. On the positive side, a merger with the TMC would significantly boost the Congress party's strength in both the Lok Sabha and the Rajya Sabha, empowering it to mount a formidable challenge against the BJP government at the Centre. It would also cement the Congress party's undisputed role within the opposition alliance (INDIA bloc). Officially securing the support of a senior leader like Mamata Banerjee would be a major advantage. The Congress has long been weak in West Bengal; an influx of TMC cadres would provide the party with the grassroots strength needed to counter the BJP in the state. Conversely, there are significant downsides: twenty TMC Lok Sabha MPs have already rebelled against Mamata Banerjee and are supporting the NDA. Merging the TMC under these circumstances could trigger legal and technical complications involving these rebels. Furthermore, local Congress leaders in Bengal—most notably Adhir Ranjan Chowdhury—have consistently and vehemently opposed Mamata Banerjee and her party's policies; they are unlikely to welcome such a merger. Integrating Mamata Banerjee and Abhishek Banerjee into the party would also create a major dilemma regarding what national-level positions to assign them. Against this backdrop, the Congress high command is deliberating at length on the implications of the merger during an emergency meeting in Delhi. However, the Congress has yet to announce a final, official decision on whether to pursue a full-scale merger or merely maintain parliamentary unity.

## A Sensitive Issue for the Congress

In terms of political strategy and the equations surrounding the upcoming elections, aligning with the TMC or accepting a merger proposal is a highly sensitive and risky decision for the Congress party. The TMC has faced serious allegations regarding issues such as the Sandeshkhali incident in West Bengal, the coal scam, and corruption in teacher recruitment. There are also criticisms concerning post-poll violence and alleged support for infiltration from Bangladesh. Joining hands with the TMC now could provide the BJP with ammunition to launch a fierce political attack against the Congress nationwide. The BJP is likely to highlight allegations of attacks on Hindus in Bengal and the issue of minority appeasement politics in its campaigns across the Hindi heartland (North India). This could lead to the Congress losing its own Hindu vote bank in northern states. Congress workers at the grassroots level in West Bengal have long fought against the TMC's high-handedness and violence; a merger with that very party risks plunging the local Congress cadre into deep demoralization.

## Congress's Strategy

Despite allegations of corruption and violence, the Congress needs the support of TMC MPs and MLAs to increase its opposition strength in Parliament. It is not feasible for the Congress to take on the BJP single-handedly in Bengal. A section of the Congress leadership believes that by aligning with the TMC's strength, they can halt the BJP's winning streak in the state. The Congress might also attempt to convince the public that central investigative agencies (like the ED and CBI) are being used for political vendetta to tarnish TMC leaders with allegations of corruption. Although the Congress is proceeding based on the principle that there are no permanent enemies or friends in politics, an alliance with the TMC is akin to a "double-edged sword." While it may temporarily boost their strength in Parliament, it could pose a significant challenge to the Congress's moral values and credibility at the national level in the long run.

## Mamata's Conditions

Despite the severe crisis within the party, political circles report that Mamata Banerjee has placed some firm conditions before the Congress. She is demanding that the post of Leader of the Opposition in the Lok Sabha be allocated to either herself or a representative from her party. She insists on remaining the supreme authority in West Bengal politics—even after a merger—and wants the responsibility for state Congress affairs handed over to her. She has also stipulated that her successor, Abhishek Banerjee, be given a prominent national-level position within the AICC.

## Congress's Internal Strategy

Sonia Gandhi and Rahul Gandhi are treading cautiously regarding these terms. They are exploring a middle path rather than a full merger. The Congress is unwilling to grant the post of Leader of the Opposition in the Lok Sabha to Mamata Banerjee; Rahul Gandhi believes that awarding this position to her—thereby bypassing long-serving senior party members—would exacerbate internal factionalism. For now, Sonia Gandhi appears to favor an arrangement where the TMC remains a partner in the 'INDIA alliance' and collaborates with the Congress in Parliament, rather than merging the party entirely. This approach would help prevent the taint of corruption and violence associated with the TMC from directly affecting the Congress. Congress

Mindful of Mamata's Past Stance

Sonia Gandhi and Rahul Gandhi are certainly taking into account the harsh and uncompromising attitude Mamata Banerjee previously displayed toward the Congress leadership. According to political circles, her past conduct is the primary reason why the Congress high command is hesitant to move forward easily with this merger proposal. In the past, Mamata Banerjee frequently and publicly belittled Rahul Gandhi's political strategies and leadership acumen. She once remarked that the Congress party was in the ICU. She devised strategies aimed at completely wiping out the Congress party in West Bengal. The TMC attempted to weaken the Congress in states like Goa, Tripura, and Meghalaya by poaching senior Congress leaders. Even while being a partner in the 'INDIA alliance' during the last elections, Mamata refused to allocate even a minimal number of seats to the Congress in Bengal; she unilaterally announced her candidates, thereby putting the Congress in a tight spot. She also repeatedly skipped national-level opposition meetings in protest against the Congress contesting alongside the Left (CPM) in Bengal. Rahul Gandhi's camp strongly believes that once the current crisis is resolved, Mamata Banerjee is likely to challenge the Congress leadership again. There are fears that if she were given a key position like Leader of the Opposition in the Lok Sabha, she might end up dictating the Congress party's internal affairs. The party leadership clearly understands that Mamata has sought refuge with the Congress solely out of fear that her own party might collapse—following a rebellion by 60 MLAs and 20 MPs—and that this move is driven by political self-interest rather than any genuine affection for the Congress. Consequently, mindful of past bitter experiences, Sonia Gandhi and Rahul Gandhi intend to keep her influence within strict limits rather than yielding to the conditions she is imposing. The Congress Core Committee is likely to announce a final decision on this matter soon.

## Warnings from Senior Congress Leaders

Veteran and senior leaders within the Congress party are offering strong cautionary advice to Sonia Gandhi and Rahul Gandhi regarding the merger proposal. They fear that inducting Mamata Banerjee could undermine the party's internal discipline due to her working style. They warn that her tendency to make unilateral decisions could become a headache for the party's national leadership. They emphasize that awarding the Leader of the Opposition post in the Lok Sabha to Mamata or her faction would be unfair to senior leaders who have toiled for the party over the years, potentially sparking fresh discontent within the ranks. They advise that if a merger is to be considered, it should only proceed if she agrees to abide by the Congress High Command's directives without preconditions; otherwise, they suggest that merely securing support from the outside would be the better course of action.

## Opposition within the Bengal Congress

The local Congress leadership in West Bengal is vehemently opposed to joining hands with Mamata Banerjee or the Trinamool Congress (TMC). For years, Congress workers in Bengal have been fighting at the grassroots level against attacks and violence perpetrated by the TMC. Local leaders express concern that merging with the very party they have fought against would render their long-standing struggle meaningless. Senior Bengal Congress leader Adhir Ranjan Chowdhury has consistently fought against Mamata Banerjee's corruption and unilateral decision-making. His faction vehemently opposes the merger proposal, having made it clear to the party high command that such a move would result in the Congress losing its distinct identity in the state and effectively capitulating to the TMC.

## BJP's Counter-Attack

The BJP criticizes the idea of aligning with the TMC—a party facing massive corruption allegations involving teacher recruitment scams, coal smuggling, and the Saradha chit fund scandal—arguing that doing so would amount to the Congress officially abetting corruption. The BJP alleges that the Congress is joining hands with anti-national forces solely for the sake of power, noting that Mamata Banerjee engages in vote-bank politics by encouraging infiltration from Bangladesh—a stance they claim poses a threat to national security. BJP leaders further condemn the move, stating that the Congress joining hands with "blood-stained hands"—referring to the violence against Hindus and opposition workers following the Bengal elections—is a testament to the party's moral decline.

## Turning to Congress Amidst Crisis

Following its defeat in the West Bengal Assembly elections, the Trinamool Congress (TMC) has been gripped by an unprecedented political crisis. Mamata Banerjee's empire, which reigned supreme as an unchallenged force for three decades, now stands on the brink of a major split. Nearly 60 of the party's 80 MLAs have gravitated towards the camp of rebel leader Ritabrata Banerjee, forming a separate bloc. Several MLAs have directly accused Abhishek Banerjee of forging their signatures on a letter sent to select the Leader of the Opposition in the Assembly. Rebellion by 20 MPs: Out of the 28 TMC MPs in the Lok Sabha, 20 (led by Chief Whip Kakoli Ghosh Dastidar) announced they were parting ways with Mamata Banerjee to support the BJP-led NDA alliance at the Centre; they wrote to Lok Sabha Speaker Om Birla requesting recognition as a separate group. Senior leader Sukhendu Sekhar Roy and Rajya Sabha MP Sushmita Dev have submitted their resignations. As the rebellion intensified, the TMC office in Delhi had to be vacated. Following the defeat in the Assembly elections and facing public backlash across the state, over 101 TMC councilors and local body representatives have resigned so far.

Mamata Banerjee, who had previously paid little heed to Rahul Gandhi or the Congress, has now—at a critical juncture where her political fortunes are sinking—turned to the Congress as her only source of support. With the very existence of their party at stake, Mamata Banerjee and Abhishek Banerjee have camped in Delhi and are holding a series of meetings with top Congress leaders Sonia Gandhi and Rahul Gandhi. Political circles are abuzz with speculation that serious discussions are underway regarding the merger of the TMC with the Congress party to save it from this crisis. Mamata alone possesses the audacity to approach the Congress leadership for support while her own party is sinking, yet still impose conditions upon them.



# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



శుక్రవారం 12-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 67 రూ॥ 6.00

# దేశాభివృద్ధికి విద్య, వైద్యమే పునాది

నీతి ఆయోగ్ వేదికగా తెలంగాణ అభివృద్ధి నమూనా వివరించిన ముఖ్యమంత్రి



- ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా పాఠశాలలు.. విద్యా విప్లవమే లక్ష్యం
- వికసిత్ భారత్-2047 సాధనకు నాణ్యమైన విద్య, ఆరోగ్యం కీలకమని స్పష్టం
- హైదరాబాద్‌కు భారతీయ నిర్వహణ సంస్థ, మెట్రో రెండో దశ, ప్రాంతీయ వలయ రహదారి, మూసీ పునరుజ్జీవనానికి కేంద్ర సహకారం కోరిన సీఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
దేశాన్ని అభివృద్ధి చెందిన శక్తిగా తీర్చిదిద్దాలంటే విద్య, వైద్య రంగాలపై అత్యధిక పెట్టుబడులు పెట్టాల్సిందేనని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన పదకొండో నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో పాల్గొన్న సీఎం, తెలంగాణ అభివృద్ధి నమూనాను దేశం ముందుంచారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక-ఆర్థిక-కుల గణనలో విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని అధిగమించే ప్రధాన సాధనంగా తేలిందని పేర్కొన్నారు. అందుకే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

### యంగ్ ఇండియా పాఠశాలలతో విద్యా విప్లవం

ప్రతి శాసనసభ నియోజకవర్గంలో యంగ్ ఇండియా సమగ్ర నివాస పాఠశాలలు నిర్మిస్తున్నామని సీఎం వెల్లడించారు. బాలవాటిక నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే ప్రాంగణంలో విద్య, ఆంగ్ల మాధ్యమం, డిజిటల్ తరగతులు, ఉచిత అల్పాహారం, భోజనం, సాయంత్రం తినుబండారాలు, బస్సు సౌకర్యం, క్రీడా వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. వివిధ కులాలు, వర్గాలకు చెందిన విద్యార్థులు కలిసి చదివే వాతావరణం ద్వారా సామాజిక సమానత్వం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### కృత్రిమ మేధస్సు యుగానికి యువత య సిద్ధం కావాలి

కృత్రిమ మేధస్సు యుగంలో యువతకు ఆధునిక నైపుణ్యాలు అవసరమని పేర్కొన్న సీఎం, అందుకోసం యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రాతో పాటు కార్పొరేట్ రంగ ప్రముఖులు ఈ సంస్థ నిర్వహణలో భాగస్వాములయ్యారని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక శిక్షణా సంస్థలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మార్చేందుకు టాటా గ్రూపుతో భాగస్వామ్యం కుదుర్చుకున్నామని, రూ. 2,100 కోట్ల పెట్టుబడితో ఈ కార్యక్రమం అమలవుతుందని వెల్లడించారు.

### 2034 నాటికి ట్రిలియన్ డాలర్ తెలంగాణ

'తెలంగాణ రైజింగ్' దార్శనిక ప్రణాళికలో భాగంగా 2034 నాటికి రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చెప్పారు.

### హైదరాబాద్‌కు ప్రత్యేక ప్రాధాన్యం

హైదరాబాద్‌తో పాటు దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైన ఆరు మహానగరాల కోసం 'ఎం-6 కార్యాచరణ బృందం' ఏర్పాటు చేయాలని కేంద్రానికి ప్రతిపాదించారు. ఈ నగరాల మౌలిక వసతుల అభివృద్ధికి రూ. 6 లక్షల కోట్ల ప్రత్యేక నిధి కేటాయించాలని కోరారు.

### కేంద్రానికి కీలక విజ్ఞప్తులు

ప్రాంతీయ వలయ రహదారి, మెట్రో రెండో దశ విస్తరణ, మూసీ పునరుజ్జీవనం, భావి నగరం, పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, అర్ధవాహక పరిశ్రమలు, హైదరాబాద్‌లో భారతీయ నిర్వహణ సంస్థ ఏర్పాటు వంటి అంశాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# హరీశ్ రావు ఫైర్..!

## కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్ర విమర్శల వరద

- కాంగ్రెస్ పాలనపై హరీశ్‌రావు ఫుల్ చార్జ్‌షీట్
- ఉద్యోగాల నుంచి శాంతిభద్రతల వరకు అన్ని రంగాల్లో వైఫల్యమేనని విమర్శ
- హామీలు గాల్లో.. ప్రజలు కష్టాల్లో.. ప్రభుత్వం ప్రచారంలో!

## విద్యాశాఖలో రూ.2 వేల కోట్ల కుంభకోణం..?





### ఉద్యోగాల అంశంపై

- 2 లక్షల ఉద్యోగాల హామీ.. 20 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయని ప్రభుత్వం
- 19 వేల ఖాళీలు ఉంటే 5 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఎందుకు?
- నోటిఫికేషన్లు లేక లక్షలాది యువత భవిష్యత్తు అంధకారంలో
- ఉద్యోగాలు ఇవ్వలేక.. వయోపరిమితి కోల్పోయిన నిరుద్యోగులు
- కాంగ్రెస్ మాటలు కోటలు దాటాయి.. ఉద్యోగాలు మాత్రం గడప దాటలేదు

### విద్యాశాఖ అంశంపై

- బడుల ప్రారంభం వెనుక కమీషన్ల రాజకీయమా?
- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం
- యూనిఫాంలు లేవు.. పుస్తకాలు లేవు.. కానీ కమీషన్లపై ఆరోపణలు మాత్రం భారీగా
- విద్యాశాఖలో వేల కోట్ల అవినీతి జరిగిందన్న హరీశ్‌రావు
- గురుకుల విద్యార్థులకే కనీస సదుపాయాలు అందని దుస్థితి

### శాంతిభద్రతల అంశంపై

- ఖమ్మం ఘటనతో మరోసారి బయటపడిన శాంతిభద్రతల వైఫల్యం
- పోక్సో కేసుల పెరుగుదలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదా?
- పసిపిల్లలకే రక్షణ లేని పరిస్థితి
- మహిళల భద్రత గాలికొదిలిన కాంగ్రెస్ ప్రభుత్వం
- నేరస్థులకు భయం లేదు.. బాధితులకు భరోసా లేదు

### ఫ్యూచర్ సిటీ - పెట్టుబడుల అంశంపై

- ఫార్మాసిటీ రద్దుతో ఉద్యోగాలు, పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు
- ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రజలపై కొత్త భారం?
- అభివృద్ధి పేరుతో అప్పులు.. ప్రజలపై పన్నుల మోత
- పెట్టుబడులు తరలిపోతుంటే ప్రభుత్వం ప్రచారంలో బిజీ
- తెలంగాణకు రావాల్సిన పరిశ్రమలు.. ఏపీకి వెళ్లిపోయాయన్న బీఆర్ఎస్

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి టి. హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలు నుంచి మహిళల భద్రత, విద్యాశాఖ వ్యవహారాలు, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు, పెరుగుతున్న పన్నుల భారం, జర్నలిస్టుల సంక్షేమం వరకు పలు అంశాలపై ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని వరుస ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో నిరుద్యోగ యువతతో

12లో

## మోడీ పాలనలో సామాన్యుల బతుకు దుర్భరం

- మీనాక్షి నటరాజన్‌పై తెలంగాణలో ఎక్కడా కేసు లేదు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో దేశంలో సామాన్యుడికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలతో బతుకే కష్టంగా మారిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతూ పోతున్నాయని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు ఇతర నిత్యావసరాల ధరలు కూడా రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ధ్వజమెత్తారు. గృహిణులను ఇబ్బంది పెట్టేలా ఎల్‌పీజీ గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.
గురువారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన మహేశ్ గౌడ్, దేశవ్యాప్తంగా జాతీయ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై ఏఐసీసీ సమావేశంలో చర్చించామని తెలిపారు. తెలంగాణలో ఎక్కడా మీనాక్షి నటరాజన్‌పై కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. రాజకీయ కక్షతో, ఉద్దేశపూర్వకంగానే మహిళ అని కూడా చూడకుండా మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని, దేశ చరిత్రలో ఇలాంటి ఘటన ఎప్పుడూ జరగలేదని అన్నారు. బీజేపీ వినాశకర రాజకీయాలు చేస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

## ప్రకృతి పంటలే మన ఆరోగ్యానికి రక్ష

- రసాయన పంటలతో రకరకాల రోగాలు
- రైతు సమ్మేళనంలో కేంద్రమంత్రి బండి సంజయ్



కరీంనగర్, నేటిధాత్రి:
దేశంలో మామిడికాయ తినాలంటే కూడా భయపడే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రసాయన ఎరువులతో పండించిన ఆహారం ప్రాణాలకు చేటుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి పంటలను పండించి, వాటినే ఆహారంగా తీసుకుంటేనే మన ఆరోగ్యానికి రక్షణ ఉంటుందని పేర్కొన్నారు.
కరీంనగర్ జిల్లా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన రైతు సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.
"హైదరాబాద్‌లో పాలు తాగి మూడు రోజుల పాటు ఆసుపత్రిలో ఉండాల్సి వచ్చింది. గత 20 ఏళ్లలో నాకు ఎప్పుడూ జ్వరం రాలేదు. బీపీ, షుగర్ వంటి సమస్యలు లేవు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీయే నాకు స్ఫూర్తి" అని బండి సంజయ్ పేర్కొన్నారు.
ప్రస్తుతం భూమంతా రసాయనాలతో నిండిపోయిందని, అనేక రోగాలకు మనమే కారణమవుతున్నామని, వాటిని నివారించగలిగేది కూడా మనమేనని అన్నారు. ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 2,400 కోట్లు కేటాయించిందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేస్తే మొదటి రెండు, మూడు సంవత్సరాలు పెద్దగా లాభాలు రాకపోయినా, అనంతరం రైతులు కోటీశ్వరులయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ఆర్గానిక్ ఉత్పత్తుల కొనుగోలుపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోందని, దీనిని రైతులు అవకాశంగా మలుచుకోవాలని సూచించారు.
"సేంద్రీయ వ్యవసాయం ప్రారంభించే రైతులే భవిష్యత్తులో కోటీశ్వరులు కావచ్చు. యూరియా కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 2 లక్షల కోట్లు ఖర్చు చేస్తోంది. రూ. 1.20 లక్షల కోట్ల విలువైన యూరియాను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం బాధాకరం" అని పేర్కొన్నారు.
రాబోయే రెండేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 25 వేల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మన దేశ సంపదను విదేశాలకు పంపి చమురు, బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేస్తున్నామని, అందుకే "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమం ద్వారా స్వదేశీ ఉత్పత్తులను మోదీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

## తరుగు, రవాణా పేరుతో రైతుల వద్ద నుంచి 12 వందల కోట్లు కప్పం కట్టించుకున్న

# సిగ్గులేని ప్రభుత్వం

రైతు దిస్కం పేరుతో ఉచిత విద్యుత్ ఎత్తివేసే కుట్ర : కవిత





- అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయశాఖ పై సీఎం రివ్యూ లేదు
- మట్టి తల్లిని అలుసుగా చూస్తూ వ్యవసాయాన్ని కర్మకు వదిలేస్తున్నారు
- ప్రభుత్వాలకు ఉక్కు సంకల్పం ఉంటే వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేయవచ్చు
- వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించి పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్న సౌకర్యాలు రైతులకు ఇవ్వాలి
- రైతును రాజు చేసేందుకు తెలంగాణ రక్షణ సేన ప్రత్యేక కార్యాచరణ చేపడుతుంది
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత
- నల్గొండ లో ఏర్పాటు చేసిన రైతు సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన కవిత

నల్గొండ, నేటిధాత్రి:
వ్యవసాయరంగాన్ని, రైతులను రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా ఎగ్గొట్టటంతో పాటు వారి నుంచే తరుగు పేరుతో వెయ్యి కోట్లకు పైగా కప్పం కట్టించుకున్న సిగ్గులేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. నల్గొండ లో ఏర్పాటు చేసిన రైతు

12లో

## ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు



- భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు
- రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

సిద్దిపేట, నేటిధాత్రి:
రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు

12లో

## ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎందుకంత భయం?



- దొంగ ఓట్లు తొలగిస్తే భయపడాలా?
- విపక్షాల తీరుపై మండిపడ్డ బీజేపీ నేత రామచంద్రరావు

సిద్దిపేట, నేటిధాత్రి:
ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై విపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు విమర్శించారు. దొంగ ఓట్ల తొలగింపు ఎన్నికల సంఘం బాధ్యత అని స్పష్టం చేశారు.
సిద్దిపేట జిల్లా మాత్‌పల్లిలో నిర్వహించిన బీజేపీ శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడుతూ, కేరళ, కర్ణాటక, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ కొనసాగుతోందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రాంతంలోనే ఓటు వినియోగించేలా చేయడమే దీని లక్ష్యమని చెప్పారు.
రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుండటంతో ప్రజల మద్దతు పెరుగుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆరెస్ ప్రభుత్వాలు అన్ని వర్గాలను నిరాశపరిచాయని ఆరోపించారు.
మెదక్ ఎంపీ ఎం. రఘునందన్‌రావు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ పూర్తిగా ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసమేనని, దీనిపై ఉన్న అపోహలను తొలగించాలని కోరారు.



# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 12-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 67 రూ॥ 6.00

## నేటిధాత్రి

22nd ANNIVERSARY

# 22వ వసంతపు తోరణం

**చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"**

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"22 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ....**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22nd ANNIVERSARY
**వసంతాల అక్షరోద్యమం**



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

**Corporate Office Address :**

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# ముంబై-హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్: జహీరాబాద్‌లో స్టాప్ తప్పనిసరి

మహమ్మద్ సుల్తాన్ సలావుద్దీన్...





**జహీరాబాద్, నేటిధాత్రి:** ప్రతిపాదిత ముంబై-హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో జహీరాబాద్‌కు స్టాప్ కేటాయించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది జహీరాబాద్ ప్రాంత ప్రజల పట్ల జరుగుతున్న తీవ్ర అన్యాయం. జహీరాబాద్ నిమ్జ్, మహేంద్ర , ఎంఆర్ఎఫ్,వంటి భారీ పరిశ్రమలకు కేంద్రం. 50 వేలకు పైగా కార్మికులు, వేలాది వ్యాపారులు, అధికారులు ఇక్కడ పనిచేస్తున్నారు. వీరందరికీ హై-స్పీడ్ కనెక్టివిటీ అవసరం. జహీరాబాద్, నారాయణఖేడ్, జుక్కల్, బాన్సువాడ నియోజకవర్గాల పరిధిలో 5 లక్షలకు పైగా జనాభా ఉంది. ఈ ప్రాంత ప్రజలకు ముంబై, హైదరాబాద్ నగరాలతో వేగవంతమైన రవాణా సౌకర్యం కల్పించడం ప్రభుత్వ బాధ్యత. జహీరాబాద్ తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల కూడలిలో ఉంది. ఇక్కడ స్టాప్ ఇస్తే మూడు రాష్ట్రాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది."వేగం పేరుతో జహీరాబాద్‌ను విస్మరిస్తే మేము సహించేది లేదు. అభివృద్ధి అందరికీ సమానంగా దక్కాలి. బుల్లెట్ ట్రైన్ అంటే కేవలం రెండు మెట్రో నగరాల కోసమే కాదు, మధ్యలో ఉన్న ప్రాంతాల అభివృద్ధి కోసం కూడా" అని నేను స్పష్టం చేస్తున్నాను. జహీరాబాద్‌లో బుల్లెట్ ట్రైన్ స్టాప్ మంజూరు కాకపోతే, దీన్ని రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్యూర్ కిందే పరిగణిస్తాం. ప్రజా ప్రయోజనాలను కాపాడడంలో విఫలమైన ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిపోతుంది. కావున, కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి జహీరాబాద్‌లో బుల్లెట్ ట్రైన్ స్టాప్‌ను ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాము.

# పల్లె చెరువువద్ద విషాదం.. కారు చక్రాల కింద పడి బాలుడు మృతి





**రాజేంద్రనగర్, నేటిధాత్రి:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పల్లె చెరువు హరిజనబస్తీలో విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా నివాసం ఉంటున్న శివం (3) అనే బాలుడు కారు చక్రాల కింద పడి దుర్మరణం చెందాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాలుడిని ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటన అనంతరం కారు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో బాలుడి కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కేసు నమోదు చేసిన మైలర్‌దేవ్‌పల్లి పోలీసులు ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# మండపల్లి ఉపసర్పంచ్ పాఠశాల విద్యార్థులకు గొడుగుల పంపిణీ....



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ యాస సందీప్ మండపల్లి ఉపసర్పంచిగా. కొనసాగుతూ మండపల్లి గ్రామ 12 వార్డులు ఉండగా అందులో వార్డు మెంబర్గా గెలిచి జిల్లా పోరం ఉపాధ్యక్షులుగా కొనసాగుతూ. తన జన్మదినం సందర్భంగా. పాఠశాలలో చదువుతున్న 30. విద్యార్థులకు గొడుగులు పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తూ. ఉన్నత విద్యను అభ్యసించి ఎటువంటి ఉద్యోగ అవకాశాలు రాని సమయంలో తాను చిన్ననాటి నుండి నమ్ముకున్న బిల్డింగ్ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న జీవనం సాగిస్తున్నానని. తన చిన్ననాటి కల అయిన రాజకీయ రంగంలోకి రావాలని ఎంత ఆశగా ఎదురుచూస్తున్న నాకు ఒక అవకాశం వచ్చిందని. అందులో భాగంగా వార్డు మెంబర్ గా ఎన్నికై ఉప సర్పంచ్ గా కొనసాగుతున్నానని ఈ సందర్భంగా తెలియజేస్తూ. గ్రామపంచాయతీ ఆవరణలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 30 మంది విద్యార్థులకు గొడుగులు పంపిణీ చేయడం జరిగిందని. ఎవరైనా పెళ్లి రోజులు పుట్టినరోజులు పార్టీలు చేసుకునే కంటే తాము పుట్టిన గ్రామంలో. ఇలాంటి స్వచ్ఛందమైన సహాయ కార్యక్రమాలు చేపట్టడం వల్ల పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని. కనుక అందరూ ఆలోచించి తమకు తోచిన విధంగా సహాయం చేస్తూ ఇటువంటి కార్యక్రమాలు గ్రామస్తుల మరియు విద్యార్థుల సమక్షంలో. ఎంతో కొంతగా మీ వంతుగా సహాయం చేసిన వారు అవుతారని ఇలాంటి కార్యక్రమాలు. ప్రజలందరి పక్షంలో జరుపుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని నరేంద్ర మోడీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రామలయం లో. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు. నిర్వహించారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండల బిజెపి అధ్యక్షులు వెన్నమనేని. శ్రీధర్ రావు మరియు బిజెపి నాయకుల ఆధ్వర్యంలో సబ్కా సాత్-సబ్కా-వికాస్-సబ్కా-విశ్వాస్-సబ్కా-ప్రయాస్"అనే లక్ష్యంతో. మండల కేంద్రంలోని శ్రీ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తు. భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ నరేంద్ర మోడీ నిన్నటితో. 4399. రోజులు ఏకధాటిగా మూడుసార్లు ప్రధానమంత్రిగా. రెండుసార్లు ముఖ్యమంత్రిగా. ప్రజా సేవలో నిరంతరం కొనసాగుతూ దేశ ప్రజల సంక్షేమం. దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సందర్భంగా వారు ఆయురారోగ్యాలతో. దీర్ఘాయుష్యులతో కలకాలం చల్లగా ఉండాలని. కోరుతూ తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని రామాయణంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ మరింత కాలం దేశానికి సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ. రామాలయంలో పార్టీ నాయకుల కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. చింతల్ థాన సర్పంచ్. గుర్రం అనసూయ మహేందర్. వార్డుమెంబర్స్ జిందం సంతోష్. మండల ప్రధాన కార్యదర్శి. ఇటికల రాజు. జిల్లా స్పెషల్ మీడియా జూకాంటి అఖిల్. జంగం కిషన్. కర్నే గణేష్. భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సర్పంచ్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు



మల్లేష్ రామ్ రామ్ చందర్ మాదిగ సర్పంచ్ మాట్ల శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి ఆంధ్రప్రభ రిపోర్టర్ ఓం నారాయణ వినాయక షాప్ యజమాని రమేష్ నిక్కి మహేష్ అజయ్ రాజేందర్ పాల్గొన్నారు

**భూపాలపల్లి, నేటిధాత్రి:** టేకుమట్ల మండల కేంద్రంలో సర్పంచ్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసిన నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మరింత సేవ చేయాలని కష్టం వచ్చినప్పుడు అండగా ఉండాలని ప్రజల మనిషిగా జీవించాలని ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని మీ సేవలు అద్భుతం అని కోరుతున్నాం మాకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్న కాకుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మారపల్లి

# ఆర్య వైశ్య మహాసభ మీడియా విభాగం వైస్ చైర్మన్ గా కొనిశెట్టి మునిందర్....



**కమలాపూర్, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మీడియా విభాగం వైస్ చైర్మన్గా కొనిశెట్టి మునిందర్ ను రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ నియమించినట్లు హన్మకొండ జిల్లా మహాసభ అధ్యక్షుడు తోట సురేష్ తెలిపారు. తెలంగాణ ఆర్య వైశ్య మహాసభ కు 2026-28 రెండు సంవత్సరాలకు గాను మీడియా కమిటీ వైస్ చైర్మన్ గా నియమిస్తూ మహాసభ కార్యాలయములో జరిగిన కార్యక్రమములో రాష్ట్ర అధ్యక్షుడు నియామక పత్రం అందచేసినట్లు తెలిపారు. హన్మకొండ జిల్లాలోని కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన కొనిశెట్టి మునిందర్ నూతన హన్మకొండ జిల్లా మహాసభ ఏర్పాటు కు తీవ్ర కృషి చేసినట్లు,జిల్లా ఎన్నికల కో కన్వీనర్ గా, జిల్లా మహాసభ ఎన్నికల నిర్వహణలో కీలకపాత్ర పోషించడంతో పాటు,జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటుకు,అన్ని మండలాల కమిటీల నియామకం మరియు ఏర్పాటులో ముఖ్య పాత్ర పోషించినట్లు,జిల్లా కమిటీ ఏర్పాటు అనంతరం అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ జిల్లా మహాసభ ఐక్యతకు తోడ్పాటు అందిస్తున్నట్లు దానికి గుర్తింపుగా రాష్ట్ర స్థాయిలో మునిందర్ కు జిల్లా మహాసభ నుండి రాష్ట్ర స్థాయి పదవికి సిఫారసు చేసినట్లు తెలిపారు... ఈ సందర్భంగా మునిందర్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో వైస్ చైర్మన్ గా నియమాకం చేసిన రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణగారికి,తన ఎంపికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు తోట సురేష్,ప్రధాన కార్యదర్శి దొడ్డ మోహన రావు,కోశాధికారి శ్రీరామ్ రవీందర్ లకు,జిల్లా ముఖ్య నాయకులకు,కమలా పూర్ మండల వైశ్య సోదరులకు, కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపాడు.. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చకిలం రాజేశ్వర్ రావు,రాజకీయ విభాగం వైస్ చైర్మన్ వెనిశెట్టి రఘు,యువజన విభాగం నాయకుడు గౌరీశెట్టి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ మార్కండేయ పద్మశాలి జనరల్ సమాజం ఎన్నికలు



అధ్యక్షునిగా కొదునూరు శ్రీనివాస్.... ప్రధాన కార్యదర్శిగా తుమ్మ రమేష్

**పాలకుర్తి, నేటిధాత్రి:** శ్రీ మార్కండేయ పద్మశాలి జనరల్ సమాజం అధ్యక్ష ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించి అధ్యక్ష పీఠం వహించిన కొదునూరు శ్రీనివాస్, ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి తుమ్మ రమేష్ కు సోమేశ్వర టెక్స్టైల్ అండ్ మ్యానుఫ్యాక్చరర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోరంట్ల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి వన్నాల ప్రకాష్,సాయి పూజన్ సొసైటీలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు కైరం కొండ సత్యనారాయణ, కోశాధికారి జిగిజర్ల రమేష్, కమిటీ సభ్యులు సామల శ్రీనివాస్, కుసుమ అశోక్, వెంగల్ దాస్ రవి, కోట అంబదాసు, సభ్యులు బొప్పరాతి రమేష్, మసురం విష్ణుమూర్తి, సామల సుధాకర్, గూడూరు ఆదినారాయణ, దుస్స ఉపేందర్, శ్రీకాంత్, అశోక్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# 'రాజీతోనే పరిష్కారం'20న జాతీయ లోక్ అదాలత్

ఎస్ఐ ముప్పు సురేష్



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్ళపల్లి మండలంలో పెండింగ్ కేసులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ ఈ నెల 20-06-2026న నిర్వహిస్తున్నారు. ఎస్ఐ ముప్పు సురేష్ మాట్లాడుతూ, కోర్టులో సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీ మార్గంలో ఒకే రోజు పరిష్కరించుకోవడానికి ఇది సువర్ణ అవకాశం అన్నారు. ఇరు వర్గాలు అంగీకారంతో ఇచ్చే తీర్పునకు సివిల్ కోర్టు డిక్రీతో సమానమైన విలువ ఉంటుందని, దీనిపై అప్పీల్‌కు అవకాశం ఉండదని వివరించారు. పరిష్కరించే ప్రధాన కేసులు: చెక్కు బౌన్స్, మోటార్ వాహన ప్రమాద పరిహారం, బ్యాంకు రుణ వసూళ్లు, విద్యుత్ బిల్లుల బకాయిలు, కుటుంబ తగాదాలు, భార్యాభర్తల వివాదాలు, కార్మిక సమస్యలు మరియు ఇతర రాజీపడదగిన సివిల్ కేసులు. ప్రధాన ప్రయోజనాలు: కోర్టు ఫీజు తిరిగి చెల్లింపు, న్యాయవాదుల ఖర్చు తగ్గింపు, త్వరితగతిన తీర్పు, సమయం మరియు ధనం ఆదా. రాజీ ద్వారా ఇరు వర్గాల మధ్య శాశ్వతంగా స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుంది. కావున కేసులు ఉన్న ప్రజలు అవసరమైన పత్రాలతో 20వ తేదీన హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పోలీసులు కోరారు. సంప్రదించవలసిన నంబర్: 8712658126. "సమస్యల పరిష్కారానికి శాంతియుత మార్గమే లోక్ అదాలత్" అని ఎస్ఐ పిలుపునిచ్చారు.

# కాలువ పనులు పరిశీలించిన ఉపసర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు కోటేశ్వరరావు



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** గ్రామంలోని SBI బ్యాంకు ఎదురుగా చేపట్టిన కాలువ తవ్వకం పనులను ఉపసర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు కోటేశ్వరరావు గారు గురువారం పరిశీలించారు. వర్షాకాలం దృష్ట్యా నీరు నిలవకుండా, మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈ కాలువ పనులు చేపట్టారు. కార్మికులు మట్టి తవ్వి కాలువను వెడల్పు చేస్తుండగా, ఉపసర్పంచ్ గారు అక్కడే ఉండి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. స్థానికులు ఈ పనుల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజా సేవలో నిరంతరం తపించే కాంగ్రెస్ కార్యకర్తకు జన్మదిన శుభాకాంక్షలు.

మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు...



**కోదాడ, నేటిధాత్రి:** ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న యువ కార్యకర్త రావెళ్ల కృష్ణారావు జన్మదిన సందర్భంగా గురువారం కోదాడ పట్టణంలోని మున్సిపల్ చైర్ పర్సన్ నివాస ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరత్నం బాబు లు పాల్గొని రావెళ్ల కృష్ణారావు కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి స్వీట్ తినిపించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అత్తూరి ప్రసాద్ ( లైటింగ్), మైలార్శెట్టి భాస్కర్, మట్టపల్లి సాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, అభిమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాదన్నపేట గ్రామములో బెల్ట్ షాప్ ల తొలగించాలి...



**కమలాపూర్, నేటిధాత్రి:** మండలంలోని మాదన్నపేట గ్రామంలో గల బెల్ట్ షాప్ లను నిషేధించాలని మహిళా సంఘం సభ్యులు గ్రామ సర్పంచ్ కత్తి రమేష్ మరియు గ్రామ కార్యదర్శి కి వినతి పత్రం అందచేశారు. గురువారం మాదన్న పేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన గ్రామ సభ సందర్భంగా గ్రామంలో ని అన్ని మహిళా సంఘాల సభ్యులందరూ గ్రామములో వెలసిన అక్రమ మద్యం షాప్ లను తొలగించాలని,అక్రమంగా,విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తూ సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని,ఆర్థిక పరిస్థితులను దెబ్బ తీస్తున్న బెల్ట్ షాప్ లు గ్రామంలో లేకుండా చర్యలు తీసుకోవాలని మహిళా సభ్యులందరు ముక్త కంఠం తో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో ఎగ్గడి రజిత,బండి వసంత తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు.



110 కుటుంబాలకుఇంటి స్థలాల కేటాయింపు.

**చిట్యాల, నేటిదాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని చిట్యాలమండలం కేంద్రంలోని వెంకట్రావుపల్లి( సి ) గ్రామానికి చెందిన 110 ఎస్సీ కుటుంబాల కళ నెరవేరనున్నది చిట్యాల మండల కేంద్రం వెంకట్రావుపల్లి (సి )గ్రామానికి చెందిన 110 మంది ఎస్సీ కుటుంబాలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఇంటి స్థలం లేని పేద ప్రజలకు ప్రభుత్వం ప్రైవేట్ స్థలం కొని పట్టాలు ఇవ్వడం జరిగింది అప్పటినుండి గత పాలకుల నిర్లక్ష్యం వలన ఇల్లు కట్టుకోలేని పరిస్థితి నెలకొన్న క్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీలు కట్కూరి పద్మ నరేందర్. దబ్బేట అనిల్. మాజీ సర్పంచ్ చిలుకల రాయకొంరు. టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్ రవీందర్. బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్. దబ్బేట రవి. యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్. ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగానే ప్రభుత్వ దృష్టికి తీస్కొనిపోయి అసెంబ్లీలో మాట్లాడి పేదల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ పేదల పెన్నిధి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు కృషితో కలెక్టర్ ఆర్డీఓ తహసీల్దార్ సర్వేయర్ కృషితో గురువారం రోజున హద్దులు నిర్ణయించి ఇంటి స్థలం లేని కుటుంబాల కల నెరవేర్చారు,అని ఎమ్మెల్యే కు నాయకులు, లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# సామాజిక న్యాయం రాజ్యాధికారం సభ కరపత్రాలు ఆవిష్కరణ



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** "ఎవరి కులం ఎంతో వారికంత వాటా" అనే నినాదంతో ఈ నెల 26న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 'సామాజిక న్యాయం రాజ్యాధికారం' భారీ బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను గురువారం మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ధర్మ సమాజ్ పార్టీ మద్దతుతో దీజ, రాజ, గా-జీూజ ఆధ్వర్యంలో ఈ సభ జరగనుంది. ఈ సందర్భంగా దీజ, రాజ, గా-జీూజ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్, కో-కన్వీనర్ కొత్తూరు రవీందర్, మాజీ సర్పంచ్ బత్తినీ శ్రీహరి గౌడ్ , ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ దూడపాక రాజు, వార్డు మెంబర్ బండారి కుమార్ మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సామాజిక న్యాయం, రాజకీయ భాగస్వామ్యం దక్కాలంటే అన్ని వర్గాలు ఐక్యంగా రావాలని వారు పిలుపునిచ్చారు. రాజ్యాంగం అమలై 75 ఏళ్లు దాటినా వెనుకబడిన వర్గాలకు పూర్తిస్థాయి సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారత దక్కలేదని అన్నారు. జనాభా నిష్పత్తి మేరకు అవకాశాలు, రాజ్యాధికారం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల్లో చైతన్యం కోసం జూన్ 26న భూపాలపల్లిలో సభ ఏర్పాటు చేస్తున్నామని, అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు హాజరై విజయవంతం చేయాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో జీూజ జిల్లా నాయకులు జోగుల సమ్మయ్య, కడపాక రవి, దూడపాక శ్రీకృష్ణ, మండల నాయకులు దాస్యం శ్రీనివాస్, అశోక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమజంట కనిపిస్తే బెదిరించి దోపిడీ

ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హన్మకొండ, నేటిధాత్రి:** ఏకాంతంగా ఉన్న ప్రేమజంటలే వారి టార్గెట్. ఎక్కడైనా ఒంటరిగా ప్రేమజంట కనిపిస్తే చాలు దోపిడీలకు పాల్పడేవారు. ప్రేమజంటలను బెదిరించి దోపిడీకి పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే, కాజీపేటకు చెందిన బౌరి పవన్ సింగ్, రవీందర్ సింగ్, సికిందర్ సింగ్ ముగ్గురు కలిసి ఈ నెల 7న ఉర్సుగుట్ట ప్రాంతంలో ఓ యువతి, యువకుడు బైక్‌పై వెళ్లడాన్ని గమనించారు. వారు ఏకాంతంగా గడుపుతుండగా సెల్‌ఫోన్‌లో ఫొటోలు తీసి, డబ్బులు ఇవ్వకుంటే మీ తల్లిదండ్రులకు చెబుతామని బెదిరించారు. తమ దగ్గర డబ్బులు లేవని బతిమాలినా వినకుండా సదరు జంటపై దాడికి పాల్పడి చేతికి ఉన్న బంగారు ఉంగరాలు, గొలుసులు లాక్కున్నారు. యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. వారి వద్ద దోచుకున్న సొత్తును విక్రయించేందుకు వరంగల్ వెళ్లగా పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి బంగారు ఉంగరం, గొలుసులు, మూడు సెల్‌ఫోన్లు, బైక్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ స్వామి తెలిపారు.

# నిరుపేదలకు ఇండ్ల నిర్మాణ నోటీసులపై కాంగ్రెస్ నేత బత్తుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం

**గ్రీన్ ఫీల్డ్ బాధితులకు అండగా ఉంటాం...మంత్రి వివేక్ వెంకటస్వామి,కలెక్టర్ కుమార్ దీపక్...**



**జైపూర్, నేటిధాత్రి:** గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భాగంగా సర్వస్వం కోల్పోయిన నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హామీ ఇచ్చారు.గురువారం జైపూర్ మండలం రసూల్ పల్లి గ్రామానికి చెందిన బాధితులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మంత్రిని,కలెక్టర్ ని కలిసి తమకు జరుగుతున్న అన్యాయంపై వినతి పత్రం సమర్పించారు.

**భయభ్రాంతులకు గురిచేస్తున్న అధికారులు...** గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు విస్తరణలో భాగంగా రసూల్ పల్లి గ్రామంలో నివాసం ఉంటున్న పలువురు నిరుపేదలు తమ ఇళ్లను, స్థలాలను కోల్పోయి రోడ్డున పడ్డామన్నారు.ఉండటానికి కనీసం గూడు లేకపోవడంతో,వారు ముదిగుంట గ్రామ పరిధిలోని ఎస్సీ కాలనీ సమీపంలో కొంత భూమిలో గుడిసెలు వేసుకొని ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించినట్లు తెలిపారు.అయితే,ముదిగుంట గ్రామ సర్పంచ్,పంచాయతీ సెక్రటరీ ఎలాంటి అనుమతులు లేవంటూ ఇళ్ళ నిర్మాణాలను అడ్డుకుంటూ,నోటీసులు జారీ చేసి తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బాధితులు వాపోయారు.ఇల్లు కోల్పోయి అనాధలమయ్యామని,ఉన్నకాస్త స్థలంలో ఇల్లు కట్టుకుందామంటే అధికారులు నోటీసులతో భయపెడుతున్నారని,బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశారు.?స్పందించిన మంత్రి,కలెక్టర్ బాధితుల సమస్యను కాంగ్రెస్ నేత బత్తుల శ్రీనివాస్ యాదవ్ మంత్రి,కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించారు.వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి,నిరుపేదలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.?ఈ సందర్భంగా బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని,నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని పేర్కొన్నారు.ఇల్లు లేని నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం అండగా ఉంటుందని,బాధితులు ఎవరూ అధైర్యపడొద్దని ఆయన భరోసా ఇచ్చారు.

# బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం నమోదు అవగాహన సదస్సును విజయవంతం చేయాలి.



**కమలాపూర్, నేటిధాత్రి:** శుక్రవారం జమ్మికుంటలో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రక్రియ అవగాహన సదస్సును కమలాపూర్ మండల పార్టీ అభిమానులు,నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు నాయకులు బోయిన్పల్లి వినోద్ కుమార్, జీవన్ రెడ్డి,హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి పాల్గొంటున్న ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం మరియు సర్ ఓటర్ నమోదు ప్రక్రియ గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ఈ సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొని సభ్యత్వ నమోదు సర్ ఓటర్ నమోదు తదితర అంశాల్లో తప్పులు జరగకుండా జాగ్రత్త వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు లాండిగే లక్ష్మణరావు,ఇమ్మడిశెట్టి శ్రీనివాస్,దొంగల శ్రీనివాస్,కల్వల సాంబయ్య,జెట్టి సురేష్, గ్రామ సర్పంచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇప్పలపల్లి వద్ద బైక్ బోల్తా.. భూపాలపల్లి వ్యక్తికి తీవ్ర గాయాలు



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా, మొగుళ్లపల్లి మండలం: ఇప్పలపల్లి గ్రామ శివారులో బుధవారం బైక్ అదుపుతప్పి బోల్తా పడటంతో భూపాలపల్లికి చెందిన వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన గడ్డం రవి తన బంధువుల దహన కార్యక్రమానికి హాజరయ్యేందుకు బైక్‌పై వెళ్తున్నారు. ఇప్పలపల్లి సమీపంలోకి రాగానే బైక్ అదుపుతప్పి కిందపడిపోవడంతో ఆయన ఎడమ కాలు విరిగింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈఎంటి రాజు, పైలెట్ సత్యం హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. రవికి అక్కడే ప్రథమ చికిత్స అందించి, అంబులెన్స్‌లో సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంత్యక్రియలకు వెళ్లే క్రమంలో ప్రమాదం జరగడంతో బాధిత కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రస్తుతం రవి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# వనపర్తిలో ప్రభుత్వ భూమిని మున్సిపల్ చైర్మన్ భర్తకు ఇవ్వడానికి ప్రయత్నాలు



**అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ సతీష్....**

**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తిజిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర వనపర్తి మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి భర్త రమేష్ కు ప్రభుత్వ భూమిని ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ విలేకర్లతో చెప్పారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్యాల రోడ్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారి రమేష్ తన పొలంలో రోడ్డు వేశారని సాకు చూపి వనపర్తి లో ప్రభుత్వ భూమికి దరఖాస్తు చేసుకున్నారని సతీష్ యాదవ్ తెలిపారు చిట్యాల రోడ్డు డబుల్ బెడ్ రూమ్ ల వారికి రోడ్డు లేనందువల్ల తన పొలంలో కొంత స్థలం రోడ్డు కొరకు కేటాయించానని అప్పట్లో పత్రికలలో వార్తలు రాయించుకొని ప్రచారం చేసుకున్నారని సతీష్ యాదవ్ తెలిపారు డబుల్ బెడ్ రూములో ఉన్న ప్రజలతో అప్పట్లో కాంగ్రెస్ పార్టీ నేత రమేష్ సన్మానం చేయించుకున్నారని సతీష్ అన్నారు చట్ట ప్రకారం చిట్యాల దగ్గర ఉన్న భూములకు దారి కొరకు రోడ్డుకు కొద్ది గా భూమిని వదిలివేసారని సతీష్ చెప్పారు వనపర్తి ప్రజలు తెలివైన వారిని ఇతర నియోజకవర్గానికి చెందిన మున్సిపల్ చైర్మన్ భర్తకు కట్టబెడితే వనపర్తి ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని సతీష్ యాదవ్ హెచ్చరించారు ఒక ప్రజా ప్రతినిధికి బేరసారాలతో లోపకాయరి ఒప్పందాలతో ప్రభుత్వ భూములను కట్టబెడితే ఎంత దూరానికి వెళ్లడానికి వనపర్తి నియోజకవర్గ ప్రజలతో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో కలిసి పోరాటానికి సిద్ధం చేస్తామని సతీష్ చెప్పారు ప్రభుత్వ భూమిని ఒక ప్రజాప్రతినిధికి కట్టబెడితే ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు వనపర్తి లో ప్రభుత్వ ఇండ్ల స్థలాలు రాని విలేకరులు చాలామంది ఉన్నారని అలాంటివారికి ఇంటి స్థలం కేటాయిస్తే వనపర్తి ప్రజలు విలేకరులు హర్షిస్తారని సతీష్ యాదవ్ తెలిపారు ప్రభుత్వ భూమిని దరఖాస్తు చేసుకున్న మున్సిపల్ చైర్మన్ భర్త రమేష్ కు భూమి కట్టబెడితే ముఖ్యమంత్రి కార్యాలయం ప్రజా భవన్ చీఫ్ సెక్రటరీ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు చేస్తామని సతీష్ యాదవ్ తెలిపారు ఈసమావేశంలో తెలుగుదేశం పార్టీ నేత కొత్త గొల్ల శంకర్ రవి రాంబాబు శివకుమార్ రాములు కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు ఈవిషయంలో పై నేటీదాత్రి దినపత్రిక ప్రతినిధి వనపర్తి తాహిసిల్దార్ ను వివరణ కోరాడానికి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు సామాజిక వేత్తలు ఆర్ టి ఐ ద్వారా సమాచారం కోరితే ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ భూములను ఎవరు ఎవరు దరఖాస్తు లు చేసున్నారో సమాచారం ఇవ్వాల్సిన రూల్ ఉంటుందని డాక్టర్ సతీష్ యాదవ్ తెలిపారు

# ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం



**త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**పరకాల, నేటిధాత్రి:** పరకాలలో నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని అత్యాధునిక వైద్య పరికరాలు,మెరుగైన మౌలిక వసతులతో త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి ఆసుపత్రి అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.ఆరోగ్యశ్రీ నిధులతో రూ.79.18 లక్షల వ్యయంతో వైద్య పరికరాల కొనుగోలు,అత్యవసర మందుల నిల్వలు,శస్త్రచికిత్సలకు అవసరమైన సదుపాయాలపై చర్చించారు.ఆసుపత్రిలో వైద్యుల సంఖ్య,రోగుల వివరాలు,ప్రసవాలు,శస్త్రచికిత్సలు,మందుల నిల్వలపై ఎమ్మెల్యే ఆరా తీశారు.బిల్లులు,రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజలకు 24 గంటల నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ముఖ్యంగా అనస్థీషియా వైద్యుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ఆసుపత్రిని త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో ఆసుపత్రి మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్,ఆర్డీవో డి.ఎస్.వెంకన్న,ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్,మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ బాలకృష్ణ,నాగరాణి,రాఘవరెడ్డి,పుష్పలత,టీజీఎంఐడీసీ ఈఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పగిడిద్ద రాజు ఆలయ అభివృద్ధి కి పాయం కృషి



**ఆలయ నిర్మాణ కొరకు ఆర్థిక సహాయం...ఆర్,బి రోడ్డు నుండి గుడి వరకు సీసీ రోడ్డు నిర్మాణం.... భక్తుల సౌకర్యార్థం మంచి నీటి బోర్ వేపించి చేతి పంపు నిర్మాణం...**

**గుండాల, నేటిధాత్రి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం గుండాల మండలం గుండాల గ్రామ పంచాయతీ పరిధిలో ని యాపలగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని అరెం వారి ఇలవేల్పు శ్రీ పగిడిద్ద రాజు ఆలయ ప్రాంగణంలో బోర్ వేపిస్తానని గత సంవత్సర జాతర సందర్భంగా మాట ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పొంబోయిన ముత్తయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్కె ఖదీర్ ఆధ్వర్యంలో బోర్ వెల్ సహాయంతో బోర్ వేయించారు. తక్షణమే దానికి చేతి పంపు సహాయం నీటిని వినియోగించుకునేలా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అరెం వంశస్తులు మాట్లాడుతూ గతంలో కూడా సీసీ రోడ్డు వేపిస్తానని వేపించడం జరిగింది గత ప్రభుత్వం లో నాయకుల చుట్టూ అనేక మార్లు దరఖాస్తు లు పట్టుకుని తిరిగిన ఎవరు పటించుకోలేదు కానీ పాయం ఆలయ నిర్మాణం సమయంలో కూడా ఆర్థిక సహాయం చేసారు.మా ఆదివాసీ సాంప్రదాయాలను కాపాడుతున్న మా ఆదివాసీ ముద్దు బిడ్డ పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దార అశోక్ , మాజీ ఎంపీపీ చాట్ల పద్మ , మండల నాయకులు వాంకుడోత్ బీకోజీ, వాజీద్, కాసీం, వాంకుడోత్ రమేష్, ఇస్రార్ నూనావత్ రవి,బొంగు చంద్రశేఖర్, గుర్రం పుష్పరాజ్, గడ్డం రాజేష్, బానోత్ నరేందర్, వార్డ్ మెంబర్ లు ఈసం చంద్రయ్య, సనప రాంబాబు పూజారి అరెం అప్పయ్య మరియు ఆలయ కమిటీ సభ్యులు అరెం బసవయ్య, అరెం కాంతారావు నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం చేసిన లక్ష్మి అమ్మ ఫౌండేషన్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** లక్ష్మి అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ లు సంయుక్తంగా గాంధీనగర్ గ్రామాన్ని దత్తత తీసుకొని గత నెల రోజులుగా గ్రామంలోని నిరుపేదలకు బియ్యం నిత్యావసర సరుకులు అందిస్తున్నారు ఈ కార్యక్రమంల ఈనెల 11న ఇద్దరు నిరుపేదలైన సెగ్గం విజయలక్ష్మి పూరెళ్ల అమృతమ్మ కుటుంబాలకు ఒక్కొక్కరికి 5వేల రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా గాంధీనగర్ సర్పంచ్ ఇంజపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నిస్వార్ధశీగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా స్వచ్ఛందంగా సెవ చేస్తున్న రెండు సంస్థల ప్రతినిధులను అభినదించారు. అలాగే ఇంకా ఎవరైనా దాతలుగాని సి ఎస్ ఆర్ పండు అందించే సంస్థలు గాని ముందుకు వచ్చి లక్ష్మి అమ్మ ఫౌండేషన్ సంస్థలకు అర్ధక సహాయం అందించి వీరి సేవలు ఇంకా విస్తృతపరిచేవిదంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ డాక్టర్ ఇంజపల్లి శ్రీనివాస్ తో పాటు మాజీసింగిల్ విండో డైరెక్టర్ సెగ్గం శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు గ్రామప్రజలు పాల్గొన్నారు

# కోదాడలో ఎన్ ఆర్ ఎస్ నూతన పాఠశాలను ప్రారంభించిన.. మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు.



**కోదాడ, నేటిధాత్రి:** కోదాడ పట్టణంతో పాటు పరిసర ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఎన్ ఆర్ ఎస్ విద్యాసంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ బాబు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ విద్యానగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయం రోడ్ లో ఎన్ ఆర్ ఎస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ ఆర్ ఎస్ స్కూల్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పాఠశాల విద్యార్థులకి మెరుగైన విద్య అందించి వారిని బాధ్యత గల పౌరులుగా తీర్చి దిద్దేలా ఎన్ ఆర్ ఎస్ యాజమాన్యం, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యతో పాటు విద్యార్థులకు నైతిక, మానవతా విలువలు బోధించి విద్యార్థులను ఉన్నత పౌరులుగా తయారు చేయాలని ఆకాంక్షించారు. అలాగే సందర్భంగా టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు లు మాట్లాడుతూ.ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులకు మంచి బోధన అందిస్తూ జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించిన ఎన్ ఆర్ ఎస్ కాలేజ్, ప్రాథమిక, హై స్కూల్ విద్యలో కూడా అవే ఫలితాలు సాధించాలన్నారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులు అన్నిరంగాలలో రాణించేలా వారికి శిక్షణ ఇవ్వాలని కోరారు. విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణంలో విద్యా బోధన చేసేందుకు సువిశాల క్యాంపస్ తో పాటు క్రీడలలో కూడా ట్రైనింగ్ ఇచ్చేందుకు పాఠశాల యాజమాన్యం ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, స్థానిక కౌన్సిలర్ తోట జ్యోతి, కాంగ్రెస్ నాయకులు తోట శ్రీను,కంభంపాటి శ్రీనివాస్, ఎన్ ఆర్ ఎస్ విద్యా సంస్థల చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి, అడ్వైజరీ చైర్మన్ రవిశంకర్ రెడ్డి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ, వైస్ ప్రిన్సిపల్ పీ ఎన్ ఆర్, లెక్చరర్లు నటరాజ్, ఉపేందర్, రజనీ కుమార్, పీ ఆర్ వో మల్లికార్జున రావు, పలువురు టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలు ఇప్పించిన ఎమ్మెల్యేకు దళితుల కృతజ్ఞతలు.

**110 మంది ఎస్సీలకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని వేడుకొలు.....**



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని వెంకటరావుపల్లి సి గ్రామంలో ఎస్సీ మాదిగలకు 1998 వ సంవత్సరంలో( ఎల్ పి ఎస్) భూమి కొనుగోలు పథకం కింద ఇండ్ల స్థలాలకు కొనుగోలు చేసి వెంకట్రావుపల్లి సి గ్రామానికి చెందిన నిరుపేద మాదిగలకు 5 ఎకరాలను 110 మందికి ఆనాడే లేఅవుట్ చేసి పట్టా సర్టిఫికెట్లు మహిళల పేరు మీద ఇవ్వడం జరిగింది అట్టి ప్లాట్ లలో మాదిగలు ఇండ్లు నిర్మాణం చేయకుండా పట్టేదారు కోడల రాజయ్య చిన్న చిన్న గొడవలతో మమ్ములను ఇల్లు కట్టుకోకుండా ఆపారు ప్రభుత్వ నుండి ఇండ్లు మంజూరైన కట్టుకునే పరిస్థితి లేకుండా చేసినారు అప్పటినుండి వారితో అల్లర్లు గొడవలు జరుగుతూన్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పరిపాలనలో భాగంగా ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి ఇట్టి విషయాన్ని పలుమార్లు తీసుకుపోగా ఈ విషయంపై రాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడటం జరిగింది . ఇటీవల ఆర్డిఓ ని తహసిల్దార్ ని ఎమ్మెల్యే పిలుసుకొని మాట్లాడటం జరిగింది జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో గురువారం చిట్యాల తహసిల్దార్ మండల ఎంసీ చేత మాకు ఐదు ఎకరాలను కూడా చూపించి హద్దులు నిర్ణయించి రాళ్లు పాతించడం జరిగింది సంబంధించిన అధికారులు పోలీసు అధికారులు మాకు రక్షణ కల్పిస్తూ ఇల్లు నిర్మాణం చేసుకునే విధంగా సహకరించాలని కోరుచున్నాము. అలాగే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తమరు ప్రత్యేక దృష్టితో మా దళితులకు 110 మందికి ఇల్లు మంజూరు చేసి కట్టించగలరని కోరుతున్నాం. ఇన్ని సంవత్సరాల సుదీర్ఘమైనపెద్ద సమస్యను ఎమ్మెల్యే స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు సమస్యను పరిష్కరించి ఐదెకురాల భూమికి హద్రాలు ఏర్పాటుఏర్పాటు చేయించినరని వారికి మా మాదిగల తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య నాయకులు పుల్ల సమ్మయ్య ధబ్బేట రవి మాసు మల్లయ్య పుల్ల శైలేందర్ పుల్ల రాయ నరసయ్య గిన్నారపు రమేష్ కనకం సారయ్య లద్దునూరి సాంబయ్య దూడపాక సాంబయ్య కనకం రమేష్ తదితరులుపాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



**హనుమకొండ, నేటిధాత్రి:** హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ గురువారం పరకాల మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్,మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్,ఆర్డీవో డి.ఎస్.వెంకన్న,ఇతర అధికారులు మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం మున్సిపల్ చైర్మన్‌తో కలిసి కలెక్టర్ మున్సిపల్ కార్యాలయంలోని పలు విభాగాలను సందర్శించి వాటి పనితీరు,సేవల నిర్వహణను పరిశీలించారు.



కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మొక్కల నర్సరీని పరిశీలించి పచ్చదనం పెంపొందించే చర్యలను సమీక్షించారు.అదేవిధంగా అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)కోసం ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు.అనంతరం నిర్మాణంలో ఉన్న దామెర చెరువు కట్ట బండ్,నాలా,కాలువ అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్,అధికారులతో కలిసి పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు.తదుపరి అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన సముదాయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్,నిర్మాణ పనుల స్థితిగతులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను నాణ్యతతో,నిర్ణీత గడువులో పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ ఆరెపల్లి సుమన్,మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఉత్తమ రైతు అవార్డు కి ఎంపిక అయిన మాజీ సర్పంచ్ ఎట్టి పాపారావు



**మంగపేట, నేటిధాత్రి:** తెలంగాణ ప్రభుత్వం-వ్యవసాయ శాక జిల్లా స్థాయి మెగా రైతు మేలలో మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామం నుండి జిల్లా స్థాయి ఉత్తమ రైతు అవార్డు కి ఎంపిక అయిన మాజీ సర్పంచ్ ఎట్టి పాపారావు ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా ఉత్తమ రైతు గా ఎంపిక ఐన పాపారావు ని మంత్రిసీతక్క జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఆయిల్ ఫామ్ పెడ్ చెర్మన్ జంగా రాగవ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారులు సన్మానించారు.

# కౌన్సిలర్లను అవమానపరచవద్దని కమిషనర్ కు వినతిపత్రం.



**కల్వకుర్తి, నేటిధాత్రి:** నాగర్ కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి పట్టణంలో మున్సిపల్ కౌన్సిలర్లను ప్రభుత్వ పథకాలలో కానీ చైర్మన్ యొక్క విధులను ఆటంకం కలిగించి కౌన్సిలర్ కు సంబంధం లేని వ్యక్తులు అయినటువంటి చైర్మన్ భర్త ప్రభుత్వ పథకాలలో తలదూర్చి ప్రభుత్వ అధికారులను భయభ్రాంతులను చేసి అందరి యొక్క బాధ్యతలను విధులను ఆటంకం కలిగిస్తున్నారని సంబంధం లేని వ్యక్తులు ప్రోటోకాల్ కు వ్యతిరేకంగా విధులు నిర్వహించడమే కాకుండా కౌన్సిలర్లకు విలువలు ఇవ్వకపోవడం దురదృష్టకరమని బిఆర్ఎస్,బిజెపి కౌన్సిలర్లు మండిపడుతున్నారు. ఈ విధంగా సంబంధాలు లేని వ్యక్తులు మున్సిపల్ విధులలో తల దూర్చవద్దని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేయడం రెండవసారి అని చెప్పడం జరిగింది.

# ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఎన్ ఆర్ ఎస్ విద్యార్థిని ప్రతిభ.

## 470 మార్కులకు 469 మార్కులు సాధించినవిమల.



**కోదాడ, నేటిధాత్రి:** గురువారం ప్రకటించిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ కాలేజీ కి చెందిన ఎస్. విమల ఎం పీ సీ విభాగంలో 470 మార్కులకు గాను 469 మార్కులు. సాధించి రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల లో జరిగిన కార్యక్రమంలో విమలను టీపీసీసీ డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి లు అభినందించారు. ఎన్ ఆర్ ఆర్ఎస్ కాలేజీ విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఫలితాలను సాధించాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కాలేజ్ అడ్వైజరీ చైర్మన్ రవిశంకర్ రెడ్డి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపల్ గంధం వెంకటరమణ, వైస్ ప్రిన్సిపల్ పీ ఎన్ ఆర్, పలువురు లెక్చరర్లు పాల్గొన్నారు.

# యూనియన్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

## ఏబీకేఎంఎస్/బిఎంఎస్ శ్రీరాంపూర్ డివిజన్ కమిటీ సమావేశంలో నాయకుల పిలుపు



**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్/బిఎంఎస్) శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాతాడి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన శ్రీరాంపూర్ ఏరియా కార్యాలయంలో గురువారం డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు భూపాలపల్లిలో ఇటీవల నిర్వహించిన మహాసభలో ఎన్నికైన సెంట్రల్ కమిటీ సభ్యులకు శ్రీరాంపూర్ ఏరియా తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సభ్యుడు యూనియన్ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు యూనియన్ నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పిట్ కమిటీ స్థాయిలోనూ యూనియన్‌ను మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం శ్రీరాంపూర్ ఏరియా నుంచి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన సీనియర్ మైనింగ్ సర్దార్ జీడీ ప్రభాకర్‌ను ఏరియా సెక్రటరీ రాజారాం కిరణ్ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజారాం కిరణ్ మాట్లాడుతూ, క్రమశిక్షణ, పట్టుదలతో పనిచేస్తే ప్రతి కార్యకర్త ఉన్నత స్థానాలకు ఎదగడం భారతీయ మజ్దూర్ సంఘ్‌లో సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిగొప్పల రాజకుమార్, జల్లా తిరుపతి, చల్ల ప్రశాంత్, కనవేన సాగర్, మిట్ట మధుకర్, మీస దీపక్, బొమ్మకంటి కిషన్, కొమ్ము బాపు, బొంపల్లి రమేష్, కుమ్మరి చంద్రశేఖర్, నారిశెట్టి రాజేశం, జి. రమేష్, జె. రమేష్, ప్రైవేట్ కాంట్రాక్ట్ వైస్ ప్రెసిడెంట్ నీరటి సురేష్ పాల్గొన్నారు.

# పాన్ గల్ ఏ ఎస్సై మృతుడు రాందాస్ కుటుంబ సభ్యులకు చెక్కు అందజేసిన ఎస్పీ



**వనపర్తి, నేటిధాత్రి:** గురువారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో, పాన్ గల్ లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రాందాస్ బ్రైన్ స్టాక్ తో మృతి చెందారు ఈమేరకు జిల్లా ఎస్పీ సునీతారెడ్డి లక్ష రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కార్యాలయం ఏ.ఓ. సునందన, సూపరింటెండెంట్ ఇంతియాజ్ , మరణించిన ఏఎస్సై,రాందాన్ పాల్గొన్నారు రాశీదాసు సతీమణి లావణ్య , కూతురు నిఖిత వారి చదువులు భవిష్యత్ ఉపాధి పై ఎస్పీ వివారాలు అడిగారు మృతుడి కుటుంబానికి పోలీస్ శాఖ అండాగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు మృతుడి కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్స్ ను తొందరగా పూర్తి చేయాలని పోలీస్ సిబ్బంది ని ఎస్పీ ఆదేశించారు

# ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.....



**మంచిర్యాల, నేటిధాత్రి:** ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరు నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆహార భద్రత శాఖ అధికారి వాసురాం,ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆహార భద్రత ప్రమాణాలను అందరూ పాటించాలని తెలిపారు.ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను ఆహార భద్రతా శాఖ అధికారులు పరీక్షించాలని తెలిపారు.ఆహార సంబంధిత వివిధ వ్యాపార సంస్థలలో కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని,చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అంగన్వాడీ టీచర్లు తమ కేంద్రంలో పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని,పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు.అనంతరం అంగన్వాడీ టీచర్లకు ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ నమోదు ధ్రువపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# దామెర చెరువు మత్తడి కాల్వను శుభ్రపరచాలి



## మున్సిపల్ కమిషనర్‌కు 9వ వార్డు కౌన్సిలర్ పూర్ణాచారి వినతిపత్రం....

**పరకాల, నేటిధాత్రి:** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో దామెర చెరువు మత్తడి కాల్వలో పేరుకుపోయిన చెత్తాచెదారం,నిల్వ నీటిని తొలగించి శుభ్రపరచాలని స్థానిక వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.రానున్న వర్షాకాలంలో చెరువు నిండి మత్తడి పడే సమయంలో కాల్వలోని కలుషిత నీరు ప్రవహించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని తెలిపారు.ముందస్తు చర్యగా కాల్వను పూర్తిగా శుభ్రపరచాలని కోరారు.అదేవిధంగా 9వ వార్డులోని రోడ్లు,డ్రైనేజీలను శుభ్రపరిచి ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని,వార్డును అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘు నరేష్,బుర్ర వెంకటేశ్వర్లు,మోతే సారంగపాణి,కుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మమత అరాచకాలకు కాంగ్రెస్ అండ!

**డెస్క్, నేటిధాత్రి:** మామూలు చెప్పులు, ముతక చీర, చంకలో సంచి వేసుకుని సామాన్య స్త్రీలా కనిపించే ఆహార్యంతో పదిహేనేళ్లపాటు బెంగాల్‌ను ఏలిన మమతా బెనర్జీ ఆ రాష్ట్రాన్ని ఎంతమేరకు భ్రష్టు పట్టించాలో అంతగా భ్రష్టు పట్టించారనే విమర్శలు ఉన్నాయి. ఏం సాధించారంటే ఏమీ లేదని ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. అధికారం కోసం ఎంతకైనా తెగించడం ఆమెకు అలవాటుగా మారిందని విమర్శకులు అంటున్నారు.సంసారం, పిల్లలు లేకపోయినా మేనల్లుడు అభిషేక్ బెనర్జీని ముందుంచుకుని బెంగాల్‌లో రాజకీయాలు నడిపారని ఆరోపణలు ఉన్నాయి. నందిగ్రామ్ ఉద్యమంతో రాష్ట్రంలోకి పరిశ్రమలు రాకుండా అడ్డుకుని ప్రజల్లో మంచి ఇమేజ్ సంపాదించుకున్న మమత, తర్వాత అదే ప్రజలను ఇబ్బందులకు గురిచేశారనే విమర్శలు ఎదుర్కొన్నారు.పదిహేనేళ్లుగా అధికార మదంతో తనకు తిరుగులేదని భావించిన మమతా బెనర్జీ పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా అక్రమ వలసలు, శాంతిభద్రతల సమస్యలు, మహిళలపై దాడులు, హత్యలు, దోపిడీలు పెరిగినా ప్రభుత్వం సమర్థంగా స్పందించలేదనే ఆరోపణలు ఉన్నాయి.బీజేపీ ఎదుగుదలతో ఇప్పుడు మమతా బెనర్జీ రాజకీయంగా ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని రాజకీయ వర్గాలు చర్చిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆమె కాంగ్రెస్‌తో సాన్నిహిత్యం పెంచుకున్నారనే ప్రచారం జరుగుతోంది.అందుకే మమతా బెనర్జీకి వరుస దెబ్బలు తగులుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. టీఎంసీ సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన మూడు రోజులకే మరో ఎంపీ సుష్మితా దేవ్ కూడా రాజీనామా చేశారు. అనంతరం ఆమె అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మతో సమావేశమయ్యారు. త్వరలో ఆమె బీజేపీలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది.అస్సాంకు చెందిన సుష్మితా దేవ్, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సంతోష్ మోహన్ దేవ్ కుమార్తె. గతంలో ఆమె అస్సాంలోని సిల్చార్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఇకపై అస్సాంలోనే రాజకీయాలు చేస్తానని, బెంగాల్‌లో కాదని ఆమె స్పష్టం చేశారు.తాజాగా ప్రకాశ్ చిక్ బరైక్ కూడా రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో టీఎంసీ బలం క్రమంగా తగ్గిపోతోందనే చర్చ సాగుతోంది. నిజానికి ప్రాంతీయ పార్టీలు ఇంత తీవ్ర అంతర్గత సంక్షోభాన్ని ఎదుర్కొన్న సందర్భాలు అరుదుగానే కనిపిస్తాయి.మమతా బెనర్జీపై విశ్వాసం తగ్గిపోవడం ఆమె నాయకత్వంపై ప్రశ్నలు లేవనెత్తుతోందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే అసెంబ్లీలోనూ, పార్లమెంట్‌లోనూ చీలికలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.టీఎంసీకి చెందిన 19 మంది ఎంపీలు తిరుగుబాటు చేసి వేరు బృందంగా ఏర్పడ్డారు. ఈ బృందానికి టీఎంసీ సీనియర్ ఎంపీ కాకోలీ ఘోష్ నేతృత్వం వహిస్తున్నట్లు సమాచారం. దీదీకి అత్యంత విధేయులుగా భావించిన శత్రుఘ్న సిన్హా, యూసుఫ్ పఠాన్, సయాని ఘోష్ కూడా తిరుగుబాటు వర్గానికి మద్దతు తెలిపినట్లు ప్రచారం జరుగుతోంది.జగదీశ్ చంద్ర మసునియా, ఖలీ ఉర్ రహమాన్, అబు తాహిర్ ఖాన్, పార్థ భౌమిక్, బాపి హల్దార్, మాలా రాయ్, మితాలీ బాగ్, దీపక్ అధికారి, కాళీపాద సొరేన్, జూన్ మాలియా, అరూప్ చక్రవర్తి, షర్మిలా సర్కార్, అసిత్ కుమార్, శతాబ్ది రాయ్, రచనా బెనర్జీ తదితరులు కూడా తిరుగుబాటు వర్గంలో ఉన్నట్లు సమాచారం.టీఎంసీకి లోక్‌సభలో 28 మంది సభ్యులుండగా, వారిలో 19 మంది రెబల్స్‌గా ప్రకటించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు పశ్చిమ బెంగాల్ శాసనసభకు ఎన్నికైన 80 మంది టీఎంసీ ఎమ్మెల్యేల్లో 64 మంది తిరుగుబాటు చేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.ఈ పరిణామాల నేపథ్యంలో టీఎంసీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ప్రతిపాదించినట్లు సమాచారం. మమతను దారికి తెచ్చుకోవడానికి, బెంగాల్‌లో తిరిగి బలపడేందుకు కాంగ్రెస్‌కు ఇదే అవకాశం అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అయితే ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని మమతా బెనర్జీ కోరినట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్ రాజకీయ పరిణామాల నేపథ్యంలో టీఎంసీలో అంతర్గత కుమ్ములాటలు మరింత పెరిగాయి. మరోవైపు బీజేపీ ఒత్తిడి కూడా పెరుగుతోంది.ఈ నేపథ్యంలో బీజేపీ ఒత్తిళ్లను ఎదుర్కోవాలంటే కాంగ్రెస్‌తో కలవడమే మార్గమని సోనియా గాంధీ సూచించినట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు అభిషేక్ బెనర్జీ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో భేటీ అయినట్లు సమాచారం.టీఎంసీ అగ్రనేతలే తిరుగుబాటు జెండా ఎగరేయడంతో పాటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మద్దతు ప్రకటించినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో పార్టీ భవిష్యత్తుపై మమతా బెనర్జీ ఆందోళన చెందుతున్నారని అంటున్నారు.భవిష్యత్ ఎన్నికల్లో ఎలా ముందుకు సాగాలన్నది మరింత క్లిష్టంగా మారింది. 64 మంది ఎమ్మెల్యేలు రితబ్రత బెనర్జీ నేతృత్వంలో విడిపోయినట్లు, 28 మంది ఎంపీల్లో 20 మంది కాకోలీ ఘోష్ దస్తీదార్ నేతృత్వంలో ప్రత్యేక వర్గంగా ఏర్పడి ఎన్డీయేకు మద్దతు ఇస్తున్నట్లు సమాచారం.తమను ప్రత్యేక సమూహంగా గుర్తించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ పరిణామాలతో టీఎంసీ పార్టీ మమతా బెనర్జీ చేతుల్లోంచి జారిపోయే ప్రమాదం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.చీలిక వర్గాలకు అధికారిక గుర్తింపు లభిస్తే పార్టీ గుర్తు, జెండా సహా టీఎంసీ ఆస్తులపై కూడా హక్కులు పొందే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు చర్చిస్తున్నాయి.ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ ఢిల్లీలో సోనియా గాంధీని కలిసి సుదీర్ఘంగా చర్చలు జరిపినట్లు సమాచారం. అనంతరం మరోసారి కూడా ఇరువురు భేటీ అయినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంలోనే విలీన ప్రతిపాదనను సోనియా గాంధీ మమత ముందు ఉంచినట్లు టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి.కాంగ్రెస్‌లో విలీనం చేయడం ద్వారా బీజేపీని బలంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని సోనియా గాంధీ సూచించినట్లు తెలుస్తోంది. అలాగే టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే మమతా బెనర్జీకి జాతీయ ఉపాధ్యక్షురాలి పదవి, అభిషేక్ బెనర్జీకి ప్రధాన కార్యదర్శి పదవి ఇస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.అయితే ఈ ప్రతిపాదనపై వెంటనే నిర్ణయం తీసుకోలేనని, మరికొంత సమయం కావాలని మమతా బెనర్జీ కోరినట్లు టీఎంసీ వర్గాలు వెల్లడించాయి.టీఎంసీ విలీన ప్రతిపాదన వార్తలపై బెంగాల్ కాంగ్రెస్ నాయకులు కూడా తీవ్రంగా స్పందిస్తున్నారు. అక్రమాలు, అన్యాయాలకు పాల్పడిన పార్టీని కాంగ్రెస్‌లో ఎలా కలుపుకుంటారని ప్రశ్నిస్తున్నారు. అధికారిక ప్రకటన వచ్చిన తర్వాత తమ వైఖరి వెల్లడిస్తామని కొందరు నేతలు పేర్కొన్నారు.దీంతో కాంగ్రెస్‌కూ కొత్త చిక్కులు ఎదురయ్యే పరిస్థితి కనిపిస్తోంది. గతంలో కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాజకీయాల్లోకి వచ్చిన మమతా బెనర్జీ, 1998లో కాంగ్రెస్‌తో విభేదించి తృణమూల్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారు. అనంతరం వరుసగా మూడు సార్లు బెంగాల్‌లో అధికారంలోకి వచ్చారు.అయితే పార్టీని కూడా సమర్థంగా నడపలేకపోతున్నారనే విమర్శలు ఇప్పుడు మరింత బలపడుతున్నాయి. ఎన్నో వివాదాలు, ఆరోపణలు ఎదుర్కొన్న నేపథ్యంలో ఆమె రాజకీయ భవిష్యత్తుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అరాచక పాలన సాగించిన పాపానికి మమతా బెనర్జీకి భవిష్యత్తు ఉంటుందా అన్నది వేచి చూడాల్సిందే.

# శ్రమశక్తి అవార్డుకు నాదెళ్ల బాలకృష్ణ అర్హులు



## విద్యుత్ కార్మికులు పేద ప్రజలకు, రైతులకు సేవ చేయాలి....ఈ అవార్డు హుజూర్ నగర్ డివిజనకే గర్వకారణం....సూర్యాపేట జిల్లా ఎస్ఈ ఏ శ్రీనివాసులు, హుజూర్ నగర్ డివిజన్ డిఈ ఎన్ వెంకటకృష్ణయ్య.....

**కోదాడ, నేటిధాత్రి:** ఉద్యోగాన్ని ఎవరైతే సేవగా భావించి ప్రజలకు సేవ చేస్తారో వారికి ఎప్పుడైనా గుర్తింపు ఉంటది అనడానికి నిదర్శనం ఈ శ్రమశక్తి అవార్డు అని సూర్యాపేట జిల్లా ఎస్ఈ ఏ శ్రీనివాసులు , హుజూర్ నగర్ డివిజన్ డిఈ ఎన్ వెంకటకృష్ణయ్య లు అన్నారు. స్థానిక గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో హుజూర్ నగర్ డివిజన్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో శ్రమశక్తి అవార్డు గ్రహీత నాదెళ్ల బాలకృష్ణ కి ఆత్మీయ అభినందన సభను గురువారం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని సన్మాన గ్రహీత నాదెళ్ల బాలకృష్ణను ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలకృష్ణ ఉద్యోగరీత్యా పేద మధ్య తరగతి ప్రజలకు ఇబ్బంది లేకుండా వారి సమస్యలను ఉద్యోగరీత్యా తీర్చుకుంటూ సమాజంలో ఎంతో కొంత సేవ చేయాలనే సంకల్పంతో సత్యమేవ జయతే సేవాసమితిని ఏర్పాటుచేసి ఎంతోమందికి ఆసరాగా నిలిచారని గుర్తు చేశారు. విద్యుత్ కార్మికులకు ఏదైనా సమస్య వచ్చిందంటే అండగా ఉంటూ వారికి ధైర్యాన్ని చెప్పుకుంటూ ఎంతోమందికి బాసటగా నిలిచారని గుర్తు చేశారు. విద్యుత్ కార్మికులు నాదెళ్ల బాలకృష్ణ కు ఈ అవార్డు రావడం హుజూర్ నగర్ డివిజనకే గర్వకారణమని అన్నారు. విద్యుత్ శాఖలో రైతులకు, పేద ప్రజల పక్షాన నిరంతరం శ్రమ చేస్తున్న నాదెళ్ల బాలకృష్ణకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి మేడే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత శ్రమశక్తి అవార్డు ఇవ్వడం ఎంతో ఆనందించదగిన విషయమని అన్నారు. ప్రతి విద్యుత్ కార్మికులు బాలకృష్ణ లాగా ప్రజలకు విద్యుత్ సమస్యను తొందరగా తీర్చి విద్యుత్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కంపెనీ కార్య నిర్వాహక అధ్యక్షులు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నేతగాని వెంకాన, జిల్లా కార్యదర్శి పి యాదగిరినాయుడు, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల సత్యనారాయణ,ఇతర డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, ప్రముక వైద్యులు జాస్తి సుబ్బారావు, ఏ రామారావు, విద్యా వేత్తలు జానకిరామయ్య, హుజూర్ నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కుతుంబాక భాస్కర్, వీరేపల్లి మధుసూదనరావు, విద్యుత్ కార్మికులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల మహిళా డెయిరీకి పటిష్ట కార్యాచరణ అవసరం

## మహిళల ఆదాయ వృద్దే ప్రధాన లక్ష్యం....ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి...



**పరకాల, నేటిధాత్రి:** పరకాల మహిళా డెయిరీని సమర్థవంతమైన ప్రణాళికతో విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులకు సూచించారు.గురువారం హనుమకొండ కలెక్టరేట్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయ్,డాక్టర్ సత్య శారదతో కలిసి డెయిరీ పనుల పురోగతి,పాల ఉత్పత్తుల విక్రయ వ్యూహాలపై సమీక్ష నిర్వహించారు.మార్కెట్‌లో ఉన్న పాల బ్రాండ్ల పరిస్థితి,వినియోగదారుల అభిరుచులు,పోటీ పరిస్థితులపై చర్చిస్తూ,నాణ్యమైన ఉత్పత్తులతో వినియోగదారుల విశ్వాసం పొందాలని ఎమ్మెల్యే సూచించారు.మహిళలకు స్థిరమైన ఆదాయం అందించే వేదికగా ఈ డెయిరీ నిలవాలని ఆకాంక్షించారు.పాల సేకరణ, నాణ్యత ప్రమాణాలు,మార్కెటింగ్ వ్యవస్థ, రైతుల చెల్లింపుల విధానంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.పాలు సరఫరా చేసే రైతులకు వారానికోసారి లేదా పది రోజుల వ్యవధిలో చెల్లింపులు జరిగేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.రిటైలర్లు,మిల్క్ పార్లర్ల ఎంపికను త్వరగా పూర్తి చేసి,సమర్థవంతమైన బ్రాండింగ్,ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.రైతులకు బోనస్,గ్రూప్ ఇన్సూరెన్స్,పశు బీమా వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని సూచించారు.ఎఫ్‌పీసీ బ్యాంకు ఖాతా ప్రారంభించి సభ్యత్వ రుసుములు,వాటాధనం జమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రాజేశ్వర్‌రావు,అదనపు డీఆర్‌డీఓ వెంకటేశ్వర్లు,డీపీఎం సరిత,ఏపీఎం దివాకర్‌రాయ్, మహిళా డెయిరీ జనరల్ మేనేజర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

## లారీ డ్రైవర్ మృతి..ఇద్దరికి తీవ్ర గాయాలు....





**పరకాల, నేటిధాత్రి:** దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊరుగొండ సమీప జాతీయ రహదారిపై గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.జాతీయ రహదారి డివైడర్‌లో ఉన్న మొక్కలకు నీరు పోస్తున్న ట్యాంకర్‌ను గుడెప్పాడ్ వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ వనపర్తి జిల్లా కిల్లా ఘనపూర్ మండలం రుక్కన్నపల్లి గ్రామానికి చెందిన నక్క బాలయ్య (40) అక్కడికక్కడే మృతి చెందాడు.అదే సమయంలో టిప్పర్ డ్రైవర్ ముసూఫ్ కార్తీక్,క్లీనర్ గోపాల్ తీవ్రంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న వెంటనే పరకాల రూరల్ సీఐ సుధాకర్ రెడ్డి,దామెర ఎస్సై అశోక్ ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.క్రేన్ సహాయంతో ప్రమాదానికి గురైన వాహనాలను రహదారి పక్కకు తరలించి,ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.ప్రమాదం కారణంగా కొంతసేపు జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.అనంతరం పోలీసులు వాహనాలను క్లియర్ చేసి రాకపోకలను సాధారణ స్థితికి తీసుకువచ్చారు.మృతదేహాన్ని బయటకు తీసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో సీఐ,ఎస్సై స్వయంగా ముందుకు వచ్చి మృతదేహాన్ని బయటకు తీసి అంబులెన్స్‌లో తరలించారు.ఈ ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్ ముసూఫ్ కార్తీక్‌పై మృతుడి భార్య నక్క అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొంక అశోక్ తెలిపారు.

# ఏపీ మద్యం కేసులో ఈడీ దూకుడు

## రాజ్ కసిరెడ్డి, కారుమూరి అరెస్ట్....పలుచోట్ల ఈడీ ముమ్మర సోదాలు

**హైదరాబాద్, నేటిధాత్రి:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఏపీ మద్యం స్కామ్‌లో కీలక సూత్రధారి రాజ్ కసిరెడ్డిని ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో మరో నిందితుడు, మాజీ మంత్రి, వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావును కూడా ఈడీ అరెస్ట్ చేసింది. హైదరాబాద్ ఫిలింనగర్‌లోని నివాసంలో కారుమూరిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు.లిక్కర్ స్కామ్‌లో విచారణను వేగవంతం చేసిన ఈడీ, గురువారం ఉదయం హైదరాబాద్ నగరవ్యాప్తంగా పది చోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఇందులో భాగంగా ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసి ఈడీ కార్యాలయానికి తరలించారు. అనంతరం మరో నిందితుడైన కారుమూరిని అదుపులోకి తీసుకున్నారు.లిక్కర్ స్కామ్‌కు సంబంధించి తెలుగు రాష్ట్రాల్లో మరోసారి ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ కేసులో కీలక సూత్రధారి రాజ్ కసిరెడ్డి ఇళ్లతో పాటు మరో ఆరుగురు నిందితుల ఇళ్లలో గురువారం ఉదయం నుంచి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, ఆయన బంధువు నరసింహారెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లోనూ దాడులు కొనసాగుతున్నాయి.ఏపీ మద్యం కుంభకోణంలో వేల కోట్ల రూపాయలు చేతులు మారాయన్న ఆరోపణలు ఉన్నాయి. హవాలా, మనీలాండరింగ్ ద్వారా నిధులు తరలించినట్లు ఈడీ గుర్తించింది. ఈ క్రమంలో నానక్‌రామ్‌గూడలోని నివాసంలో రాజ్ కసిరెడ్డిని ఈడీ అరెస్ట్ చేసింది. ఏపీలోని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇల్లు, కార్యాలయంలోనూ సోదాలు కొనసాగాయి.వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన వేల కోట్ల రూపాయల విలువైన మద్యం కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. ప్రాథమిక విచారణ జరిపిన ఈడీ అధికారులు మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద అభియోగాలు మోపి, తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.కేసులో 33 మందిని నిందితులుగా చేర్చారు. వైసీపీ ప్రభుత్వ పెద్దల తరఫున మద్యం కుంభకోణంలో అన్నీ తానై వ్యవహరించిన రాజ్ కసిరెడ్డితో పాటు వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఆ పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డి, జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం సీఎంవో కార్యదర్శిగా పనిచేసిన విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీ, ఏపీఎస్‌బీసీఎల్ పూర్వ ఎండీ డి. వాసుదేవరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్, ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ పూర్వ డైరెక్టర్ సజ్జల శ్రీధర్‌రెడ్డి, మద్యం ముడుపుల వసూళ్లలో కీలకంగా వ్యవహరించిన రాజ్ కసిరెడ్డి తోడల్లుడు ముప్పిడి అవినాష్‌రెడ్డి, వీరి అనుచరులు బూనేటి చాణక్య, టి. కిరణ్‌కుమార్‌రెడ్డి, సైఫ్ అహ్మద్‌తో పాటు మద్యం ముడుపుల సొత్తు రూటింగ్ కోసం వినియోగించిన పలు డొల్ల సంస్థల యాజమాన్యాలను కూడా ఈడీ నిందితులుగా చేర్చింది.దేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద మద్యం కుంభకోణమని భావిస్తున్న ఈడీ, సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి వసూలు చేసిన దాదాపు రూ. 3,200 కోట్ల ముడుపులను కల్పిత, ఊహాజనిత కంపెనీల ద్వారా వివిధ దశల్లో రూటింగ్ చేసి అంతిమ లబ్ధిదారులకు చేర్చినట్లు ప్రాథమికంగా గుర్తించింది. దర్యాప్తులో మరిన్ని వివరాలను వెలికితీస్తోంది.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034


మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోత్సవం
2004-2026

"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

22th ANNIVERSARY
వసంతాల అక్షరోత్సవం

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# ఆరోగ్య ధాత్రి



## ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.

ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకునా నిర్దిష్ట ఆహార పదార్ధాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్ధాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్ధాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..



**ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జీ..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్**
**పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్**

## వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్ధాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్ధ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్ధ్యాన్ని కూడా పెంచుతుంది.

కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.

ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు



షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్ధాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కువట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్ధాలకు దూరంగా ఉండాలి.

## అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!

బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.



## వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

## తినరో భాగ్యము.. తర్బూజ!

ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది. అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధ తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

### వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

### పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం. ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్-ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు



కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

### అనేక పోషకాలు

**తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.**

**విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.**

**ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.**

**తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.**

**జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.**

**హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.**

**కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.**

## ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి**
**బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

## ఫోలేట్.. తీసుకుంటున్నారా?



ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.

కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్) మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

FOLLOW US neti_dhatri WATCH US Netidhatri TV FOLLOW US netidhatri FOLLOW US Netidhatri News
12-06-2026 నేటిధాత్రి

# హరీశ్ రావు ఫైర్..!

## కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్ర విమర్శల వరద

- కాంగ్రెస్ పాలనపై హరీశ్‌రావు ఫుల్ చార్జ్‌షీట్
- ఉద్యోగాల నుంచి శాంతిభద్రతల వరకు అన్ని రంగాల్లో వైఫల్యమేనని విమర్శ
- హామీలు గాల్లో.. ప్రజలు కష్టాల్లో.. ప్రభుత్వం ప్రచారంలో!

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి టి. హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలు నుంచి మహిళల భద్రత, విద్యాశాఖ వ్యవహారాలు, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు, పెరుగుతున్న పన్నుల భారం, జర్నలిస్టుల సంక్షేమం వరకు పలు అంశాలపై ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని వరుస ఆరోపణలు చేశారు.

హైదరాబాద్‌లో నిరుద్యోగ యువతతో సమావేశం, నిమ్స్ ఆసుపత్రిలో ఖమ్మం బాధిత బాలికను పరామర్శించడం, అనంతరం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా చిట్‌చాట్ సందర్భంగా హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారాయి.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఆశించిన పాలన కనిపించడం లేదని, ఎన్నికల హామీలు గాలిలో కలిసిపోయాయని ఆయన విమర్శించారు. అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, రెండున్నరేళ్లు పూర్తవుతున్నా కనీసం 20 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని మండిపడ్డారు.



### 19 వేల పోలీసు ఖాళీలు.. నోటిఫికేషన్ మాత్రం 5 వేల పోస్టులకే!

రాష్ట్రంలో 19 వేల పోలీసు పోస్టులు ఖాళీగా ఉన్నాయని ముఖ్యమంత్రి, డీజీపీ స్వయంగా చెబుతున్నప్పటికీ, కేవలం 5 వేల పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచించడం నిరుద్యోగ యువతతో ఘోరమైన మోసం చేయడమేనని హరీశ్‌రావు విమర్శించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒకేసారి 16 వేల, 17 వేల పోస్టులతో భారీ నోటిఫికేషన్లు విడుదల చేసి, పోలీసు శాఖలోనే దాదాపు 48 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని గుర్తు చేశారు. ఇప్పుడు మాత్రం యువత భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందన్నారు.

రెండున్నర సంవత్సరాలుగా నోటిఫికేషన్లు లేకపోవడంతో లక్షలాది మంది అభ్యర్థులు వయోపరిమితి దాటి అర్హత కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అమలులో ఉన్నట్లుగా కానిస్టేబుల్ పోస్టులకు 36 ఏళ్లు, ఎస్సై పోస్టులకు 38 ఏళ్ల గరిష్ట వయోపరిమితిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా పోలీసు నియామకాల్లో ఈవెంట్ల నిబంధనలను కఠినతరం చేసి నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. అప్లికేషన్ ఫీజులు ఉండవని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్, ఇప్పుడు వేల రూపాయలు వసూలు చేస్తోందని విమర్శించారు.

### ఖమ్మం ఘటన.. రాష్ట్రానికి మచ్చ

ఖమ్మంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన దారుణ అత్యాచార ఘటనపై హరీశ్‌రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధిత బాలికను మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డితో కలిసి పరామర్శించిన ఆయన, ఆ చిన్నారి పరిస్థితి హృదయ విదారకమన్నారు.

చిన్నారి రెండు చేతులు విరిగి, సాధారణ జీవితం గడపలేని స్థితిలో ఉండటం బాధాకరమన్నారు. ఇలాంటి దారుణాలకు పాల్పడే మృగాలను ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో రోజుకు ఐదు నుంచి ఆరు పోక్సో కేసులు నమోదవుతున్నాయని, కాంగ్రెస్ పాలనలో మహిళలు, చిన్నారులకు భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బలోపేతం చేసిన షీ టీమ్స్, మహిళా భద్రతా వ్యవస్థలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు.

### విద్యాశాఖలో రూ.2 వేల కోట్ల కుంభకోణం..?

పాఠశాలల ప్రారంభాన్ని వాయిదా వేయడం వెనుక భారీ అవినీతి దాగి ఉందని హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. విద్యాశాఖలో రూ. 2 వేల కోట్ల కుంభకోణం జరిగిందని, కమీషన్ల కోసం కాంట్రాక్టులు ఖరారు కాకపోవడంతోనే బడుల ప్రారంభం ఆలస్యమైందన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో యూనిఫాంల తయారీ బాధ్యతలను చేనేత కార్మికులకు, షూస్, బెల్టుల తయారీని దళిత సంస్థలకు అప్పగించామని, ప్రస్తుతం వాటిని ఇతర రాష్ట్రాల కాంట్రాక్టర్లకు అప్పగించి స్థానిక వర్గాల ఉపాధిని దెబ్బతీశారని ఆరోపించారు.

గురుకులాల్లో చదువుతున్న లక్షలాది మంది విద్యార్థులకు ఇప్పటికీ యూనిఫాంలు, బ్యాగులు, బెల్టులు, నోట్‌బుక్స్ అందలేదని, విద్యావ్యవస్థను ప్రభుత్వం అస్తవ్యస్తం చేసిందని మండిపడ్డారు.

### మీనాక్షి నామినేషన్ వెనుక కాంగ్రెస్‌లోనే కుట్ర

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ వెనుక సొంత పార్టీ నాయకుల కుట్ర ఉందని హరీశ్‌రావు ఆరోపించారు.

నామినేషన్‌కు సంబంధించిన వివరాలు బయటకు ఎలా వచ్చాయో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి తక్షణమే తేల్చాలని డిమాండ్ చేశారు. దీనిపై స్వతంత్ర దర్యాప్తు లేదా సిట్ విచారణ జరిపి అసలు నిజాలను ప్రజల ముందుంచాలని కోరారు.

### ఫ్యూచర్ సిటీపై బీఆర్ఎస్ హెచ్చరిక

ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రభుత్వం ప్రజలపై కొత్త భారం మోపే ప్రయత్నం చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. ఫార్మాసిటీని రద్దు చేయడం వల్ల భారీ పెట్టుబడులు, వేలాది ఉద్యోగ అవకాశాలు ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోయాయని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములను ఇతర అవసరాలకు ఉపయోగిస్తే చట్టపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.

### పన్నుల ప్రభుత్వం.. ప్రజలపై భారాల మోత

ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలపై పన్నుల దాడి కొనసాగుతోందని హరీశ్‌రావు విమర్శించారు. ఆర్టీఏ ఛార్జీలు, రిజిస్ట్రేషన్ ఫీజులు, పెట్రోల్‌పై పన్నులు, భూముల విలువలు, ఇంపాక్ట్ ఫీజులు, టోల్ చార్జీల రూపంలో ప్రభుత్వం ప్రజల జేబులు ఖాళీ చేస్తోందన్నారు.

రైతులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు నిధులు లేవని చెప్పే ప్రభుత్వం.. వందల కోట్ల రూపాయలతో గెస్ట్ హౌస్‌లు, హెలికాప్టర్లు, విలాసవంతమైన నిర్మాణాలకు మాత్రం నిధులు వెచ్చిస్తోందని ఆరోపించారు.

### జర్నలిస్టులకు న్యాయం చేయాలి

జర్నలిస్టుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేసిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఎలాంటి న్యాయ వివాదాలు లేని భూములను కేటాయించాలని, భవిష్యత్తులో సమస్యలు తలెత్తే ప్రాంతాల్లో స్థలాలు ఇవ్వడం సరైంది కాదన్నారు.

"నిరుద్యోగుల భవిష్యత్తు, మహిళల భద్రత, రైతుల ప్రయోజనాలు, ప్రజల జీవన ప్రమాణాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం. ఎన్నికల హామీల అమలు జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు" అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

ఒకే రోజు ఉద్యోగాలు, మహిళల భద్రత, విద్య, అవినీతి, ఫ్యూచర్ సిటీ, పన్నుల భారం, కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలపై వరుస ఆరోపణలు చేస్తూ హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

# ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు



సిద్దిపేట, నేటిధాత్రి:

రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే గోదావరి తీర ప్రాంతాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. పుష్కరాల సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని తెలిపారు.

నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లేన్ రోడ్డు సౌకర్యం ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్ బస్టాండ్‌ను ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి, పెరుగుతున్న పట్టణ అవసరాలకు అనుగుణంగా ఇంజినీరింగ్ కళాశాల, టూరిజం, మెడికల్ కాలేజీ, ఇండస్ట్రియల్ కారిడార్ వంటి ప్రాజెక్టుల ద్వారా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ప్రయాణికుల సంఖ్య, బస్టాండ్ ఆదాయం పరంగా హుస్నాబాద్ ముందంజలో ఉందని తెలిపారు. ప్రతిరోజూ సుమారు 35 వేల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి ప్రయాణిస్తున్నారని చెప్పారు.

హుస్నాబాద్ బస్టాండ్‌ను పెద్ద షాపింగ్ మాల్ తరహాలో అభివృద్ధి చేసి, మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# గాంధీభవన్ చేరుకున్న కామారెడ్డి పంచాయితీ



హైదరాబాద్, నేటిధాత్రి:

కామారెడ్డి పంచాయితీ మరోసారి గాంధీభవన్‌కు చేరింది. గురువారం పార్టీ నేత చంద్రశేఖర్ రెడ్డి క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చారు. సీనియర్ నేత షబ్బీర్ అలీ వల్లనే కామారెడ్డిలో 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ గెలవడం లేదని ఆరోపించారు.

గత 20 రోజులుగా కామారెడ్డి పంచాయితీ కాంగ్రెస్ పార్టీలో హైటెన్షన్ వాతావరణాన్ని నెలకొల్పింది. సీనియర్ నేత షబ్బీర్ అలీ, పార్టీ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి మధ్య వివాదం చెలరేగింది. వీరిద్దరూ రెండు వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు.

పార్టీకి నష్టం చేస్తున్నారంటూ షబ్బీర్ అలీపై చంద్రశేఖర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. అలాగే చంద్రశేఖర్ రెడ్డి తనను దూషించారని షబ్బీర్ అలీ ఆరోపించారు. షబ్బీర్ అలీ ఫిర్యాదు మేరకు చంద్రశేఖర్ రెడ్డికి క్రమశిక్షణ కమిటీ నోటీసులు జారీ చేసింది. దీంతో గురువారం ఆయన కమిటీ ముందు హాజరయ్యారు.

తనపై వచ్చిన ఆరోపణలన్నింటిపైనా లిఖితపూర్వకంగా క్రమశిక్షణ కమిటీకి వివరణ సమర్పించారు. షబ్బీర్ అలీ వ్యవహార శైలితో కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతోందని, ఆయన్ను పార్టీ బాధ్యతల నుంచి పూర్తిగా తప్పించాలని చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ప్రచారంలోకి వచ్చిన షబ్బీర్ అలీ ఆడియో వైరల్ అవుతోంది. ఈ అంశంపై కూడా క్రమశిక్షణ కమిటీకి చంద్రశేఖర్ రెడ్డి వివరణ ఇచ్చినట్లు సమాచారం. దీంతో కామారెడ్డి కాంగ్రెస్ రాజకీయాలు మరింత వేడెక్కాయి.

# సంక్షోభంలో తృణమూల్ కాంగ్రెస్



కోల్‌కతా, నేటిధాత్రి:

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. సీనియర్ నేతలు పార్టీని వీడుతున్నారు. రాజీనామాల పరంపర కొనసాగుతోంది. మూడు రోజుల క్రితం సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. నిన్న మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమె బీజేపీలో చేరతారన్న ప్రచారం జరుగుతోంది. గురువారం ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

ప్రకాశ్ రాజీనామాతో రాజ్యసభలో టీఎంసీ ఎంపీల బలం 10కి పడిపోయింది. అయితే, ఇది ఆరంభం మాత్రమేనని, వచ్చే వారం మరికొంత మంది ఎంపీలు కూడా రాజీనామా చేసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

మమతా బెనర్జీకి నమ్మిన బంటుగా ఉన్న సుఖేందు శేఖర్ రాయ్ పార్టీని వీడటంతో సంక్షోభం మొదలైంది. టీఎంసీకి చెందిన 19 మంది ఎంపీలు తిరుగుబాటు చేసి వేరుకుంపటి పెట్టుకున్నారు. ఈ బృందానికి టీఎంసీ సీనియర్ ఎంపీ కాకోలీ ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు.

దీదీకి అత్యంత విధేయులుగా ఉన్న శత్రుఘ్న సిన్హా, యూసుఫ్ పఠాన్, సయాని ఘోష్ కూడా తిరుగుబాటు బృందంతో చేతులు కలిపారు. దాదాపు 64 మంది ఎమ్మెల్యేలు రెబల్స్‌గా మారారు. సంక్షోభం కారణంగా మమతా బెనర్జీ దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. తీవ్ర సంక్షోభం నేపథ్యంలో టీఎంసీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని మమతా బెనర్జీ కోరినట్లు సమాచారం.

# నామినేషన్ తిరస్కరణ వ్యవహారం

- సుప్రీంకోర్టులో మీనాక్షి నటరాజన్ పిటిషన్
- నేడు విచారణ చేస్తామని తెలిపిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, నేటిధాత్రి :

మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ రాజ్యసభకు దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణకు గురైన నేపథ్యంలో ఈ అంశంపై తక్షణ విచారణ చేపట్టాలని ఆమె గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది.

మీనాక్షి తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదిస్తున్నారు. తప్పు విధానంలో మీనాక్షి నామినేషన్‌ను తిరస్కరించినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. అయితే రాజ్యసభ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాతే ఎన్నికల పిటిషన్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు సూచించినట్లు సమాచారం.

జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణకు ఆమోదం తెలిపింది. మధ్యప్రదేశ్‌లో మూడు రాజ్యసభ స్థానాలకు జూన్ 18న ఎన్నికలు జరగనున్నాయి.

మంగళవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అరవింద్ శర్మ మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. మీనాక్షి అసంపూర్ణ పత్రాలు సమర్పించినట్లు ఆయన పేర్కొన్నారు.

తనపై ఉన్న కోర్టు కేసు వివరాలను ఫారం-26లో పొందుపరచలేదని రిటర్నింగ్ అధికారి తెలిపారు. 2025 అక్టోబర్‌లో హైదరాబాద్ కోర్టు నుంచి నోటీసులు అందినా, ఆ విషయాన్ని వెల్లడించలేదని పేర్కొన్నారు. తెలంగాణలో ఆమెపై కేసు నమోదైందని బీజేపీ అభ్యర్థి మహేశ్ కేవత్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో తన నామినేషన్ తిరస్కరణను సవాల్ చేస్తూ మీనాక్షి నటరాజన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరగనుంది. ప్రస్తుతం ఆమె అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) తెలంగాణ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు.

# తరుగు, రవాణా పేరుతో రైతుల వద్ద నుంచి

## 12 వందల కోట్లు కప్పం కట్టించుకున్న సిగ్గులేని ప్రభుత్వం

- నల్గొండ లో ఏర్పాటు చేసిన రైతు సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన కవిత

నల్గొండ, నేటిధాత్రి:

వ్యవసాయరంగాన్ని, రైతులను రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా ఎగ్గొట్టటంతో పాటు వారి నుంచే తరుగు పేరుతో వెయ్యి కోట్లకు పైగా కప్పం కట్టించుకున్న సిగ్గులేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన మండిపడ్డారు. నల్గొండ లో ఏర్పాటు చేసిన రైతు సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత మాట్లాడారు. ప్రభుత్వానికి ఉక్కు సంకల్పం ఉంటే వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేయవచ్చని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయ శాఖపై రేవంత్ రెడ్డి కనీసం రివ్యూ చేయలేదని విమర్శించారు. రైతులకు మేలు జరగాలంటే వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించి పారిశ్రామిక వేత్తలకు ఇచ్చిన సౌకర్యాలు కల్పించాలని కవిత డిమాండ్ చేశారు.

### రైతుల నుంచి 12 వందల కోట్ల కప్పం

రేవంత్ రెడ్డి సర్కార్ లో రైతులు విలవిలలాడుతున్నారని కవిత అన్నారు. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా రాక, యూరియ లేక, ధాన్యం కొనుగోళ్లు లేక, సాగు నీళ్లు లేక అవస్థలు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు మేలు చేయాల్సి ఉండగా సిగ్గు లేకుండా ఉల్టా వారి నుంచే కప్పం కట్టించుకుంటున్నారని అన్నారు. క్వింటాల్ కు 6 కిలోల తరుగు తీస్తూ, రవాణా ఛార్జీలు రైతులపైనే వేస్తూ దాదాపు 12 వందల కోట్లు రైతుల నుంచి వసూలు చేయటం దారుణమని కవిత అన్నారు. రైతుల కష్టాలను తీర్చాల్సిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు వ్యవసాయ శాఖపై కనీసం ఒక్కసారి కూడా రివ్యూ చేయలేదన్నారు. బకాయి పడిన రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 36 శాతం మంది కౌలు రైతులే ఉన్నారని వారిని గుర్తించి రైతు భరోసా ఇవ్వాలని కవిత కోరారు. రైతు కూలీలకు కూడా ప్రభుత్వం ఇస్తామన్న 12 వేలు ఇవ్వాలన్నారు. రాజకీయ అవసరాలు ఉన్నప్పుడే మాత్రమే రైతు భరోసా వేస్తామంటే రైతులు అన్ని విషయాలు గమనిస్తారని...సరైన సమయంలో బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో రైతులు సాగు నీరు లేక ఇబ్బంది పడుతున్నారని కవిత అన్నారు. ఇక్కడ రిజర్వాయర్లు కట్టాలని కోరినప్పటికీ పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ రిజర్వాయర్లు ఉంటే నల్గొండ లో కాలువలు ఉన్నాయన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ లో భాగంగా పాలమూరు నీళ్లు వచ్చే అంశమే తప్ప నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు నీళ్లిచ్చే అంశాన్ని ముఖ్యమంత్రి మాట్లాడటం లేదని కవిత విమర్శించారు. నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు నీళ్లిచ్చే ఏర్పాట్లు చేయాలన్నారు. దిండి ప్రాజెక్ట్ సోర్స్ పాయింట్ ను మార్చి నల్గొండ, పాలమూర మధ్య వివాదం లేకుండా చేయాలన్నారు. అసైన్డ్ భూములకు పట్టాలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్...ఇప్పుడు అసైన్డ్ భూములను పరిశ్రమ పేరుతో లాక్కుంటుందని మండిపడ్డారు. జిల్లాకు చెందిన మంత్రి ఒకరు వందల ఎకరాల అసైన్డ్ భూములను కొని పెట్టుకుంటున్నారని...ఎన్నికల చివరి ఏడాది అసైన్డ్ భూములకు ప్రభుత్వం రైట్స్ ఇస్తుందని ఆయన ఇదంతా చేస్తున్నారని చెప్పారు. అసైన్డ్ భూములను కాపాడుకోవాల్సిన అవసరముందని...అందుకు ప్రజలంతా పోరాటానికి సిద్ధం కావాలని కవిత పిలుపునిచ్చారు.

### ఉచిత విద్యుత్ ఎత్తివేసే కుట్ర

రేవంత్ రెడ్డి సర్కార్ రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ ను ఎత్తివేసే కుట్ర చేస్తోందని కవిత అన్నారు. రైతు డిస్కం పేరుతో చేస్తున్న ఈ ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ అడ్డుకోవాల్సిన అవసరముందని చెప్పారు. కొత్త డిస్కం ను ఏర్పాటు చేసి ఇప్పుడు ఉన్న వాటిలో ఒక డిస్కం ను ప్రైవేట్ పరం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రైతు డిస్కంను ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా ఏర్పాటు చేయాలని ప్రయత్నించటం ద్వారానే అందులో కుట్ర ఉన్న విషయం అర్థమవుతుందన్నారు. ఈఆర్సీ పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చేయటం కారణంగా ఆ విషయం బయటకు



తెలిసిందని కవిత గుర్తు చేశారు. రైతు డిస్కం ను వ్యతిరేకిస్తూ రైతులంతా ఈఆర్సీకి ఫిర్యాదు చేయాలని కోరారు.

### వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి

వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తుండటంపై కవిత ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో అత్యధిక మంది ఆధారపడుతున్న ఈ రంగంలో సమూల మార్పులు తేవాల్సి ఉందన్నారు. వ్యవసాయం యోగ్యంగా లేకపోవటంతో చాలా మంది రైతులు ఈ రంగాన్ని వీడుతున్నారంటూ వస్తున్న నివేదికలు ఆవేదన కలిగిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వాలకు ఉక్కు సంకల్పం ఉంటే వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేయవచ్చుని కవిత అన్నారు. వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించి పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్న సౌకర్యాలన్నీ వ్యవసాయ రంగానికి ఇవ్వాలన్నారు. ఒక పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వాలు ఎన్ని సౌకర్యాలు కల్పిస్తారో వ్యవసాయ రంగానికి కూడా అన్ని సౌకర్యాలు సిద్ధం చేసి ఉంచాలని చెప్పారు. నాలుగు పైసలు బిచ్చం వేసినట్లు చేసి ఏదో దయ చూపుతున్నట్లు చేస్తే మార్పు రాదని అన్నారు. పసిబిడ్డను కాపాడినట్లు వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. అందుకు కావాల్సిన సమగ్ర కార్యాచరణ తెలంగాణ రక్షణ సేన వద్ద ఉందని కవిత అన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి మార్కెట్ కల్పించాలని, వ్యవసాయ ఉత్పత్తులకు బ్రాండ్ క్రియేట్ చేయాలని చెప్పారు. ఎంపీగా ఉన్న సమయంలో జగిత్యాల మామిడి పండ్లకు బ్రాండ్ క్రియేట్ చేసి డిమాండ్ పెరిగేలా తాను చేశానని కవిత చెప్పారు. వరి కాకుండా ఇతర పంటలు వేయాలని చెబుతున్న ప్రభుత్వం ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకుందో చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేని కారణంగా మళ్లీ భారీ ఎత్తున వరి ధాన్యం పండుతుందని...ఆ ధాన్యాన్ని కొనలేక ప్రభుత్వం మరోసారి చేతులెత్తేసే పరిస్థితి వస్తుందని కవిత చెప్పారు. అందుకు పంటల మార్పిడి విషయంలో ప్రభుత్వం శ్రద్ధతో పనిచేయాలని కోరారు. వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేసే కార్యాచరణ తమ వద్ద ఉందని కవిత అన్నారు. రైతు కాలనీలు, పార్టీలతో సంబంధం లేకుండా రైతు సంఘాలు ఏర్పాటు చేయాల్సి ఉందని చెప్పారు.

### సమావేశంలో పది తీర్మానాలు

రౌండ్ టేబుల్ సమావేశంలో పది తీర్మానాలను ఆమోదించినట్లు కవిత చెప్పారు. వాటిని చదివి వినిపించారు. 1. రైతు డిస్కం వద్దు, 2 యూరియ యాప్ తీసేయాలి, 3 బకాయి పడ్డ రైతు భరోసా తక్షణమే ఇవ్వాలి. 4 కౌలు రైతులను గుర్తించి వారికి రైతు భరోసా ఇవ్వాలి. 5 రైతు కూలీలకు రూ. 12 వేలు ఇవ్వాలి. 6. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. 7. మూసీ కాలుష్యాన్ని నివారించాలి. 8 నిమ్మ, బత్తాయి రైతులకు అండగా ఉండాలి. 9 పత్తి రైతుల సమస్యలను పట్టించుకోవాలి. 10 రైతు సమస్యలపై ఉమ్మడి కార్యాచరణతో భవిష్యత్ ఉద్యమాలు చేయాలి. ఈ పది తీర్మానాలను ఆమోదించామని అన్నారు.

### రెండు లక్షల ఉద్యోగాలివ్వాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చే పని మొదలుపెట్టాలని కవిత కోరారు. 5 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు కాకుండా 20 వేల పోస్టులకు పెంచాలన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు 15 లక్షల మంది ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతూనే ఉంటారని అన్నారు. జీపీఓ, గ్రూప్ ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్లు వేయాలన్నారు. ఎస్సై జాబ్ కు 35 ఏళ్ల ఏజ్ రిలాక్సేషన్ ఎలా ఉందో కానిస్టేబుల్ జాబ్ కు కూడా అదే విధంగా ఇవ్వాలని కోరారు. జీవో 46 ను వెంటనే రద్దు చేసి నిరుద్యోగులకు మేలు చేయాలన్నారు. ఉద్యమకారులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన భూమి కోసం జులై 2 పెద్ద ఎత్తున భూపోరాటం చేయనున్నట్లు కవిత తెలిపారు. ఆ రోజు ఉప్పల్ భగాయత్ లో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటామని...ఈ పోరాటానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని కోరారు.

### బత్తాయి రైతుల కష్టాలను తీర్చాలి

నల్గొండ జిల్లాలో బత్తాయి రైతుల చాలా కష్టాల్లో ఉన్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో స్థానిక రైతులు చాలా మంది బత్తాయి రైతుల బాధలను వివరించటంతో వారి కష్టాలను తెలుసుకునేందుకు స్వయంగా మాడుగుల మండలంఇందుగుల గ్రామంలో బత్తాయి తోటను పరిశీలించారు. రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. నల్గొండ లో బత్తాయి, నిమ్మ, పత్తి రైతుల కష్టాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టాలని కవిత కోరారు. ముఖ్యంగా వారికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. బత్తాయి రైతుల కష్టాల తీరే వరకు వారి తరఫున పోరాటం చేస్తామని చెప్పారు.

### పార్టీ జెండా ఆవిష్కరణ

రౌండ్ టేబుల్ సమావేశానికి ముందు నల్గొండలోని క్లాక్ టవర్ సర్కిల్ వద్ద పార్టీ జెండాను కవిత ఆవిష్కరించారు. తెలంగాణ మలి దశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత్ చారి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999